


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 264 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 31 జనవరి 2026 | వెల : 4/-


# వారు లేనిదే అడుగు పడదు!



- 'పుర' సమరంలో యువ మంత్రం జపిస్తున్న రాజకీయ పార్టీలు
- ప్రచారం సహా పోలింగ్‌లోనూ ప్రధాన పాత్ర పోషించనున్న యువత
- సంబంధిత వర్గాలను ఆకర్షించే పనిలో పడిన ప్రధాన పార్టీలు
- సామాజిక మాధ్యమాల ప్రాచారంలోనూ కీలకంగా వ్యవహరించనున్న యువత

హైదరాబాద్

తెలంగాణలో ఈ నెల 11న పురపాలిక ఎన్నికలు జరగనున్నాయి. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ అన్ని పార్టీలు యువతపైనే తమ దృష్టిని కేంద్రీకరించాయి. ఒక్క ఓటుతో కూడా అభ్యర్థుల తలరాతలు తారుమారయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీలు యువ ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నాయి. మరోవైపు ప్రచారం నుంచి పోలింగ్ వరకు అన్ని పార్టీల్లో యువత పాత్ర కీలకంగా మారనుంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజేతల్లో యువత సంఖ్యనే అత్యధికంగా ఉండగా, బల్దియా బరిలోనూ వారికే పెద్దపీట వేసే అవకాశం ఉంది. జిల్లాలోని జగిత్యాల, మెట్‌పల్లి, రాయికల్, కోరుట్ల, ధర్మపురి, పట్టణాల్లోని మొత్తం ఓటర్లలో - మిగతా3లో



## అణ్వస్త్ర నిల్వల్లో భారత్ ముందంజ

- మారుతున్న భద్రతా సమీకరణాలు..
- అణ్వస్త్రాల సంఖ్యలో పాకిస్థాన్‌ను అధిగమించిన భారత్
- భారత్ వద్ద 180, పాకిస్థాన్ వద్ద 170 అణు వార్‌హెడ్‌లు ఉన్నట్లు అంచనా
- అమెరికా, రష్యా మధ్య కీలక అణు ఒప్పందం వచ్చే వారం ముగింపు
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అణ్వస్త్ర పోటీపై అంతర్జాతీయ ఆందోళన
- రష్యా, చైనా, యూకే కూడా తమ అణ్వస్త్ర నిల్వలను పెంచుకుంటున్న వైనం

# తొలి సీఎంగా నయా రికార్డు

- హార్వర్డ్ వర్సిటీలో లీడర్‌షిప్ కోర్సు పూర్తిచేసిన రేవంత్ రెడ్డి
- హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి సర్టిఫికెట్ అందుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- జనవరి 25 నుంచి 30 వరకు హార్వర్డ్‌లో జరిగిన తరగతులకు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి
- యూఎస్‌లోని మసాచుసెట్స్ రాష్ట్రం కేంబ్రిడ్జ్ నగరంలో ఉన్న హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా తరగతులకు హాజరయ్యారు
- పలు ఎసైన్‌మెంట్లు పూర్తి చేసి, హోంవర్క్‌లు సమర్పించి, గ్రూప్ డిస్కషన్‌లు, ప్రాజెక్టుల్లో ఆయన భాగస్వామ్యమయ్యారు

హైదరాబాద్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలోని 'కెనెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్'లో లీడర్‌షిప్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి కోర్సు సర్టిఫికెట్‌ను అందుకున్నారు. జనవరి 25 నుంచి 30 వరకు 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' పేరిట నిర్వహించిన తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది విద్యార్థులతో కలిసి తరగతులకు హాజరైనట్లు టీచర్స్, తోటి విద్యార్థుల నుంచి ఎంతో నేర్చున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. - మిగతా3లో



## నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ వద్ద అత్యంత భద్రంగా ఉన్నాయి

- నిజాం నగల తరలింపుపై కేంద్రం కీలక ప్రకటన
- ఈ విషయాన్ని రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్
- నగలను హైదరాబాద్ తరలించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం
- నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని గుర్తిస్తున్నామని వెల్లడి
- 1995 నుంచి ఆర్‌బీఐ ఆధీనంలో 173 అపురూప ఆభరణాలు

## బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

- కువైట్–ఢిల్లీ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- అహ్మదాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయిన విమానం
- టిష్యూ పేపర్‌పై చేతిరాతతో ఉన్న బెదిరింపు సందేశం గుర్తింపు
- ప్రయాణికులంతా సురక్షితం, తనిఖీల్లో ఏమీ లభించలేదు
- ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు, విమాన ప్రయాణంపై అనిశ్చితి



## పిల్లలకు సోషల్ మీడియా కట్టడి ఆలోచనలో కర్ణాటక సర్కారు

- పిల్లలకు సోషల్ మీడియా యాక్సెస్‌ను నియంత్రించే అంశంపై కర్ణాటక ప్రభుత్వం చర్చ
- ఈ విషయాన్ని అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ప్రియాంక్ ఖర్గే
- మైనర్లపై సోషల్ మీడియా దుష్ప్రభావంపై బీజేపీ ఎమ్మెల్యే ఆందోళన
- ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల తరహాలో చర్యలు తీసుకునే యోచన





## కేసీఆర్ అభ్యర్థనను తిరస్కరించిన సిట్

- మరోసారి నోటీసులు ఇవ్వాలని నిర్ణయం
- కేసీఆర్‌కు మరోసారి నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం
- నందినగర్‌లోని నివాసంలో నోటీసులు ఇవ్వనున్న సిట్ అధికారులు
- ఎర్రవల్లి ఫాంహౌస్‌లో విచారణ చేయాలనే కేసీఆర్ విజ్ఞప్తి తిరస్కరణ

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు

- ఫిబ్రవరి 1న రిజెక్ట్‌పై అప్పీల్ చేసుకున్న అభ్యర్థుల కేసులను ఫిబ్రవరి 2న అధికారులు పరిశీలించనున్నారు
- ఫిబ్రవరి 3వ తేదీ నాటికి ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుంది






## 'ఈయూతో ట్రేడ్ డీల్‌ను కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది'

- జైరాం రమేశ్‌కు పీయూశ్ గోయల్ స్ట్రాంగ్ కౌంటర్
- కాంగ్రెస్ వైఖరిపై కేంద్రమంత్రి విమర్శలు
- రాహుల్ గాంధీ, జైరాం రమేశ్ లాంటి నేతలు భారత్‌లో ఉండటం ఆందోళనకరమన్న పీయూశ్ గోయల్
- చైనాతో ఎఫ్‌టీఏ భారత ప్రయోజనాలకు వ్యతిరేకం
- దేశీయ కార్ల మార్కెట్‌ను కాపాడుకుంటాం

# నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమే

- పోలవరం–నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించాం
- పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగింది
- కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదు
- బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారు
- రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు
- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హైదరాబాద్

పోలవరం–నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో ఇవాళ జరిగిన సమావేశంలో అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం – బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఇవాళ్టి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై - మిగతా3లో

# అణ్వస్త్ర నిల్వల్లో భారత్ ముందంజ

ప్రపంచవ్యాప్తంగా అణ్వస్త్ర పోటీ కొత్త ఆందోళనలకు తెరలేపుతున్న తరుణంలో, దక్షిణాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అణు వార్‌హెడ్‌ల సమీకరణలో భారత్ తన పొరుగు దేశం పాకిస్థాన్‌ను అధిగమించింది. అంతర్జాతీయ నివేదికల ప్రకారం, భారత్ తన అణు సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటుండగా, మరోవైపు అగ్రరాజ్యాల మధ్య ఉన్న కీలక అణు నియంత్రణ ఒప్పందం ముగింపు దశకు రావడం ప్రపంచ భద్రతపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ (ఖీూ) తాజా అంచనాల ప్రకారం, 2025 నాటికి భారత్ వద్ద అణు వార్‌హెడ్‌ల సంఖ్య 180కి చేరింది. గతేడాది ఈ సంఖ్య 172గా ఉండగా, తాజాగా మరో 8 వార్‌హెడ్‌లను సమకూర్చుకుంది. అదే సమయంలో పాకిస్థాన్ వద్ద అణ్వస్త్రాల సంఖ్య 170 వద్దే స్థిరంగా ఉంది. అణ్వస్త్రాల విషయంలో రష్యా (4,309), అమెరికా (3,700) అగ్రస్థానంలో కొనసాగుతుండగా, చైనా వద్ద 600 వార్‌హెడ్‌లు ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా కూడా అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశాల జాబితాలో ఉన్నాయి. పాకిస్థాన్‌తో పాటు ముఖ్యంగా చైనా నుంచి ఎదురవుతున్న భద్రతాపరమైన



సవాళ్లే భారత్ తన అణు సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. చైనాలోని సుదూర ప్రాంతాలను సైతం లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి క్షిపణులపై భారత్ దృష్టి సారించింది. ఒకే క్షిపణితో బహుళ లక్ష్యాలను ఛేదించగల 'మల్టిపుల్ ఇండిపెండెంట్‌లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్స్' (వీ×=ఎ) టెక్నాలజీని కూడా అభివృద్ధి చేస్తోంది. మరోవైపు, సంప్రదాయ సైనిక శక్తిలో తనకంటే పెద్దదైన భారత్‌ను నిలువరించడమే లక్ష్యంగా పాకిస్థాన్ తన అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. భారత్ 'మొదటగా అణుదాడి చేయబోమనే' (చీశీ ఖీఱతీర్ ఖంవ) విధానానికి కట్టుబడి ఉన్నట్లు చెబుతున్నా, 2019లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఈ విధానంపై కొంత అనిశ్చితిని సృష్టించాయి. అయితే, పాకిస్థాన్ మాత్రం ఇలాంటి విధానాన్ని అధికారికంగా ప్రకటించలేదు. గత ఏడాది మే నెలలో ఇరు దేశాల మధ్య 88 గంటల పాటు కొనసాగిన ఉద్రిక్తతలు, అణు దేశాల మధ్య చిన్నపాటి ఘర్షణలు కూడా ఎంతటి పెను ప్రమాదానికి దారితీయగలవో గుర్తుచేశాయి. ఈ పరిణామాలు జరుగుతున్న తరుణంలోనే, అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాల మధ్య ఉన్న 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందం వచ్చే వారం ఫిబ్రవరి 4తో ముగియనుంది. దీనికి ప్రత్యామ్నాయ ఒప్పందం కుదరకపోవడంతో, గత 50 ఏళ్లలో ఇరు దేశాల మధ్య అణ్వాయుధాలపై ఎలాంటి పరిమితులు లేని పరిస్థితి ఏర్పడటం ఇదే తొలిసారి కానుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా కొత్త అణ్వస్త్ర పోటీకి దారితీయవచ్చని, ఇరు పక్షాల వ్యూహాత్మక ప్రణాళికలు "అనిశ్చితి, తీవ్ర పరిణామాల అంచనాల" ఆధారంగా నడిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు అమెరికా తన అణ్వస్త్రాలను తగ్గిస్తుండగా, ఇప్పుడు రష్యా, చైనా, భారత్, పాకిస్థాన్, యూకే వంటి దేశాలు తమ నిల్వలను పెంచుకోవడం ప్రపంచ భద్రతకు కొత్త సవాలుగా మారింది.

# సామాజిక, ఆర్థిక అవగాహనతోనే వృద్ధికి బూస్ట్!

ప్రపంచం మొత్తమ్మీద అతివేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి. అయితే దేశీ వార్షిక వృద్ధి రేటు ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండటం, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో భారత్ ద్రవ్యలోటును తగ్గించుకోవడంతోపాటు రుణ భారాన్ని కూడా తగ్గించుకోవాలి. దీని ద్వారా ద్రవ్యపరమైన స్థిరీకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. మరోవైపు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి కాలంలో చేపట్టిన చర్యలను పరిశీలిస్తే.. విధానపరమైన రేట్లను తగ్గించే దిశగా అడుగులేస్తున్నట్లు స్పష్టమవుతుంది. తద్వారా వృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యాపారాలు, కుటుంబాలపై ఖర్చులను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఇదే సమయంలో రాజకీయ, ఆర్థికవేత్తల అభిప్రాయం కొంచెం భిన్నంగా కనిపిస్తోంది. కార్మిక, వ్యవసాయ చట్టాల సవరణ, రైల్వే, రహదారులపై భారీ పెట్టుబడులు, ఆర్థిక ప్రోత్సాహకాలు, తక్కువ పన్నుల రూపంలో ప్రభుత్వం ఇప్పటికే వృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించిందని, ఇప్పుడు ప్రైవేట్ రంగం దేశీ అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని భావిస్తోంది. అంతేకాదు.. యూరోపియన్ యూనియన్‌తో ఇటీవల కుదుర్చుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందం కూడా అమెరికా వాణిజ్య విధానాలు, అంతర్జాతీయ జియోపాలిటిక్స్ ద్వారా ఏర్పడుతున్న అనిశ్చితులను అధిగమించేందుకు ఉపయోగపడుతుందని అంచనా వేస్తోంది. ఇవన్నీ నాణేనికి ఒక వైపు అయితే.. వాస్తవం మరింత సంక్లిష్టంగా ఉంది.

### సామాజిక ఆర్థిక పరిస్థితులు

భారత్ కచ్చితంగా చాలా పెద్ద ఆర్థిక వ్యవస్థ కానీ.. తలసరి ఆదాయం మూడు వేల డాలర్ల కంటే తక్కువ. చైనాసహా ఇతర ధనిక దేశాల తలసరి ఆదాయాలు మనకు నాలుగు రెట్లు ఎక్కువ. దేశంలో యాభై శాతం జనాభాకు రేషన్ బియ్యం కావాలని ప్రభుత్వం విశ్వసిస్తోంది. అలాగే దిగువ, మధ్య తరగతి వర్గాల వారు మరిన్ని కొనుగోళ్లు చేసేలా చేసే లక్ష్యంతో ప్రభుత్వం జీఎస్టీ రేట్లను తగ్గించింది కూడా. నిరుద్యోగం, తగినన్ని అవకాశాలు లేకపోవడం ఇప్పటికీ దేశంలో అధికంగా ఉంది. శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంది. పోషకాహార లోపం సమస్యను ఇప్పటివరకూ పరిష్కరించలేకపోయారు. అలాగే ఆరోగ్య సంరక్షణకు తగిన మౌలిక సదుపాయాలు లేవు. మూలధన, శ్రామిక ఉత్పాదకత కూడా ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగానే ఉంది. ఇది ఇటీవలి కాలంలో వేగంగా తగ్గిపోతోంది. రూపాయి బలహీనపడిపోవడం, విదేశీ



పెట్టుబడిదారులు భారతీయ మార్కెట్ల నుంచి వేగంగా వైదొలగుతూండటం కూడా ఏమంత మంచి పరిణామాలు కావు. విదేశీ మారక ద్రవ్యం నిల్వలు భారీగా ఉన్నప్పటికీ విదేశీ రుణభారం తగ్గకపోవడాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. చాలాకాలంగా దేశీ ఎగుమతుల్లో పెరుగుదల లేకుండాపోయింది. పైగా చైనా ఉత్పత్తులపై ఆధారపడటం ఏటికేటా పెరిగిపోతోంది. బ్యాంకింగ్ వ్యవస్థలో రిస్క్ క్యాపిటల్ తగినంత ఉన్నప్పటికీ అందుకు తగ్గట్టుగా రుణాల కోసం డిమాండ్ పెరగడం లేదు. అయితే డిపాజిట్ల క్రెడిట్ల నిష్పత్తి మాత్రం గత కొన్ని నెలల్లో గణనీయంగా పెరిగిపోయింది. పొదుపు తగ్గడం లేదా పెట్టుబడి విషయంలో ప్రాథమ్యాలు మారిపోవడం దీనికి కారణం కావచ్చు. బంగారం, రియల్ ఎస్టేట్, క్రిప్టో తదితర ఇతర పెట్టుబడి మార్గాలను ఎంచుకుంటూ ఉండవచ్చు. పెద్ద పెద్ద వ్యాపారాలు, అధికాదాయ, ధనిక కుటుంబాలకు మినహా చిన్న, ప్రైవేట్ రంగ వ్యాపార వర్గాలు పెట్టుబడులు పెట్టేందుకు జంకుతున్నారు. ఎగుమతులు పెరగకపోవడం, అంతర్జాతీయ వాణిజ్య విపణిలో చైనా ఆధిపత్యం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దిగుమతులపై ఉన్న నిబంధనలను కొన్నింటిని తొలగించింది. భారతీయ నగరాలు కొన్ని ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత నగరాల జాబితాలోకి చేరాయి. మహా నగరాల్లో ట్రాఫిక్ నిర్వహణ నత్తనడకన సాగుతోంది.

రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలపై రుణభారం పెరిగిపోతోంది. క్లుప్తంగా చెప్పాలంటే.. మనం భారీ ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు, తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న సమాజంగా పరిణమించేందుకు ఇంకా చాలా సమయం పడుతుందన్న మాట. కాబట్టి.. అభివృద్ధిని మరింత పెంచేందుకు ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెరగాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలతోపాటు చాలా కుటుంబాలు రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే భారీ పెట్టుబడులతో సామాజిక, ఆర్థిక పురోగతికి పునాదులు వేయాలి. ప్రజలందరికీ అవసరమైన మౌలిక సదుపాయాలను అందరికీ సమానంగా అందుబాటులోకి తేలేకపోతే మన ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుంది. ఇది కాస్తా దీర్ఘకాలంలో మధ్యాదాయ దేశంగానే మిగిలిపోయేలా చేస్తుంది. ఈ ట్రాప్ నుంచి తప్పించుకోవాలంటే... ద్రవ్య స్థిరీకరణను వాయిదా వేయాలి. ఎందుకంటే.. వడ్డీరేట్లు స్థిరంగా ఉన్నాయి.. తగినంత లిక్విడిటీ అందుబాటులో ఉంది. స్పెక్యులేషన్‌కు అవకాశమున్న రంగాల్లో పెట్టుబడులను నియంత్రించాలి. తద్వారా అందుబాటులో ఉన్న మొత్తం రిస్క్ క్యాపిటల్‌ను మెరుగ్గా వాడుకునేందుకు వీలు ఏర్పడుతుంది. నగర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వమే భారీగా పెట్టుబడులు పెట్టాలి. కాలుష్య నివారణకు, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు, పారిశుద్ధ్యాన్ని పెంచేందుకు, గృహ వసతి కల్పనకు ప్రయత్నాలు ముమ్మరం కావాలి. చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగానికి ఈక్విటీ మద్దతు కల్పించాలి. రుణ సౌకర్యం కల్పించడం ఒక్కటే సరిపోదు. ప్రభుత్వ రంగ సంస్థల వద్ద వృథాగా పడిఉన్న మొత్తాలను పెట్టుబడుల రూపంలోకి మార్చేలా ప్రోత్సహించాలి. కొన్నేళ్లపాటు డివిడెండ్లను త్యాగం చేయాల్సి వచ్చిన వెనకాడరాదు. ప్రభుత్వంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు లేకుండా చూడాలి. ఎనిమిదో పే కమిషన్ ద్వారా గ్రామీణ, నగర ప్రాంతాలు రెండింటిలోనూ తగిన వేతన పరిమితులు ఏర్పాటయ్యేలా చూడాలి. పరోక్ష పన్నుల భారాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. యూరప్‌తో కుదిరిన ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా గరిష్టంగా లాభం పొందేందుకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలతోపాటు పెద్ద కంపెనీలకు కూడా లక్ష్యాల ఆధారిత ప్రోత్సాహకాలు అందించాలి. ఇన్నోవేషన్ ద్వారా విలువను జోడించడంలో భారీ కార్పొరేషన్ల పాత్రను గుర్తించి తగు విధంగా ప్రోత్సహించాలి. మొత్తమ్మీద చూస్తే.. ఆర్థికాభివృద్ధి విషయంలో ప్రభుత్వ, ఆర్థికవేత్తల వ్యూహంపై పునరాలోచన జరగాలి. వివిధ దేశాలతో చేసుకున్న ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ ఇస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ప్రభుత్వ సేవల రంగంలో పెట్టుబడులు గణనీయంగా పెంచాలి. భారీ కార్పొరేషన్లకు కాకుండా చిన్న, మధ్యతరహా పరిశ్రమలతో పాటు ఆర్థికపరమైన మద్దతుకు ప్రాధాన్యత కల్పించాలి. అంతర్జాతీయ స్థాయిలో పోటీతత్వం ఉండేందుకు కార్మిక, పెట్టుబడి ఉత్పాదకతలను పెంచే విషయమై దృష్టి పెట్టాలి.

# 'ఈయూతో ట్రేడ్ డీల్‌ను కాంగ్రెస్ ఓర్వలేకపోతోంది'

అందని ద్రాక్ష పుల్లన అనేలా కాంగ్రెస్ పార్టీ వైఖరి ఉందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ విమర్శించారు. భారత్ - యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఖరారైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ఎఫ్‌టీఏపై 2006లో ఈయూతో చర్చలను మొదలుపెట్టిన నాటి కాంగ్రెస్ సర్కారు ఎలాంటి ఫలితాన్నీ సాధించలేకపోయిందని పీయూశ్ గోయల్ తెలిపారు. అప్పట్లో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హోదాలో జైరాం రమేశ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి పెను ఆటంకంగా నిలిచారన్నారు. ఈయూతో ఎఫ్‌టీఏను ఖరారు చేసుకునే చొరవను, సాహసాన్ని నాటి కాంగ్రెస్ సర్కారు చూపలేకపోయిందని ఆయన మండిపడ్డారు. కానీ తాజాగా ఈయూతో మోదీ సర్కారు ఎఫ్‌టీఏను ఖరారు చేసుకోవడాన్ని చూసి ఓర్వలేక, అందని ద్రాక్ష పుల్లన అనేలా జైరాం రమేశ్ మాట్లాడారని ధ్వజమెత్తారు. గతంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా చైనాతో ఎఫ్‌టీఏ కోసం పాకులాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని పీయూశ్ గోయల్ అన్నారు. సొంతదేశాన్ని కించపరిచేలా మాట్లాడే రాహుల్ గాంధీ, జైరాం రమేశ్ లాంటి నేతలు భారత్‌లో ఉండటం ఆందోళనకరమన్నారు.

### చైనాతో ఎఫ్‌టీఏ భారత ప్రయోజనాలకు వ్యతిరేకం

"ట్రేడ్ డీల్‌పై 2006లో ఈయూతో చర్చలను మొదలుపెట్టిన నాటి కాంగ్రెస్ సర్కారు, 2013లో వాటిని ఆపేసింది. చైనాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధమని తెలిసినా, ఆ ఒప్పందం దిశగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి ఎవరు ఇచ్చారు? భారత తయారీ రంగ సంస్థలతో పోటీ పడే



దేశాలతో కానీ, భారత తయారీరంగ సంస్థల కంటే తక్కువ కార్మిక వ్యయాలను కలిగిన సంస్థలున్న దేశాలతో కానీ ఎఫ్‌టీఏను కుదుర్చుకునే ప్రసక్తే లేదు. చైనాలాంటి దేశంతో ఎఫ్‌టీఏను కుదుర్చుకుంటే, భారత్‌లోని తయారీరంగ సంస్థలకు గడ్డుకాలం ఎదురవుతుంది. ఈ అంశాలు తెలిసినా జపాన్, దక్షిణ కొరియాలతో గతంలో కాంగ్రెస్ సర్కారు ఎఫ్‌టీఏలను కుదుర్చుకుంది. దీనివల్ల భారత్‌కు ఆ రెండు దేశాల దిగుమతులు డబుల్ అయ్యాయి. కానీ మనదేశం నుంచి ఆ దేశాలకు వస్తు,ఉత్పత్తులు తగినంత చేరలేదు. దేశ పురోగతిని నిరోధించే ప్రణాళికలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ దగ్గరున్నాయి. ఈయూతో ట్రేడ్ డీల్ భారత ఆర్థిక వ్యవస్థకు లాభదాయకంగా ఉంటుంది" అని కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ పేర్కొన్నారు.

### దేశీయ కార్ల మార్కెట్‌ను కాపాడుకుంటాం

"భారత్‌లో వాహనాల తయారీని లాభదాయక వ్యవహారంగా ఈయూ దేశాల కంపెనీలు భావిస్తున్నాయి. దీనివల్ల మనదేశంలో కొత్తగా పెద్దసంఖ్యలో ఉద్యోగాలు క్రియేట్ అవుతాయి. ఇక ఇదే సమయంలో భారత్‌లోని దేశీయ కార్ల మార్కెట్‌ను మేం కాపాడుకుంటాం. గరిష్ఠంగా రూ.30 లక్షల దాకా ధర పలికే కార్ల కేటగిరీలలోకి ఈయూ వాహన కంపెనీలకు అనుమతిని ఇవ్వబోం. ఈయూ దేశాల లగ్జరీ కార్లకు మాత్రమే ఎంట్రీని ఇస్తాం. ఒకవేళ వాటి సేల్స్ జరిగితే, మనదేశంలోనే కార్ల తయారీని అవి మొదలుపెడతాయి. ఈయూతో ఎఫ్‌టీఏ భారతదేశ వస్త్ర తయారీ రంగానికి భారీ ఊతమిస్తుంది. దేశ వస్త్ర ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. ట్రేడ్ డీల్‌లో భాగంగా వాతావరణంలోకి కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టేందుకు భారత్‌కు ఈయూ ఆర్థిక చేయూతను అందించబోతోంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వస్తు,ఉత్పత్తులపై ఈయూ దేశాలు కార్బన్ ట్యాక్స్ విధిస్తున్నాయి. ఈ ట్యాక్స్‌లో భారత్‌కు రాయితీ లభించనుంది" అని కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ చెప్పారు.

### చిలీ, కెనడా, అమెరికాలతోనూ ఎఫ్‌టీఏలపై చర్చలు

"భారత్‌తో ట్రేడ్ డీల్‌ను మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా ఈయూ అభివర్ణించింది. తదుపరిగా అమెరికా లాంటి దేశాలతోనూ డీల్స్‌ను ఖరారు చేసుకోవాలని భావిస్తున్నాం. చిలీతో ఎఫ్‌టీఏపై చర్చలు ప్రస్తుతం తుది దశలో ఉన్నాయి. కెనడా, అమెరికాతోనూ మా సంప్రదింపులు కొనసాగుతున్నాయి. త్వరలోనే గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని 6 దేశాలతోనూ ఎఫ్‌టీఏపై చర్చలను మొదలుపెడతాం. ప్రస్తుతం అంతర్జాతీయ రాజకీయ యవనికలో అత్యుత్తమ స్థాయిలో భారత్ ఉంది. శరవేగంగా వికసిస్తున్న భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ దేశాలకు ఆసక్తి పెరుగుతోంది. 2047లో వికసిత భారత్‌ను సాధించే దిశగా మోదీ సర్కారు పట్టుదలతో పనిచేస్తోంది" అని కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ వెల్లడించారు.

## బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

కువైట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానంలో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపింది. దీంతో విమానాన్ని అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణికులతో సహా మొత్తం 186 మంది ఉన్నారు. వారందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. విమానం గాల్లో ఉండగా, ఓ టిష్యూ పేపర్‌పై చేతిరాతతో ఉన్న బెదిరింపు సందేశాన్ని సిబ్బంది గుర్తించారు. విమానాన్ని హైజాక్ చేస్తామని, బాంబు ఉందని ఆ నోట్‌లో ఉండటంతో పైలట్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఏవియేషన్ భద్రతా నిబంధనల ప్రకారం, పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను సంప్రదించి, విమానాన్ని సమీపంలోని అహ్మదాబాద్ విమానాశ్రయానికి మళ్లించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే, భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ప్రయాణికులందరినీ కిందకు దించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్, డాగ్ స్క్వాడ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.డి. నకుమ్ మాట్లాడుతూ, "తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. విమానం తనిఖీ పూర్తయింది, తదుపరి విచారణ కొనసాగుతోంది" అని వివరించారు. అధికారులు ఈ చేతిరాత నోట్ ఎక్కడి నుంచి వచ్చింది, విమానంలోకి ఎలా చేరింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విమానం తిరిగి ఢిల్లీకి ఎప్పుడు బయలుదేరుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇటీవల అహ్మదాబాద్‌లో పలు చోట్ల బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ వట్టిదేనని తేలింది. అయినప్పటికీ, ప్రతి బెదిరింపును తీవ్రంగా పరిగణిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పిల్లలకు సోషల్ మీడియా కట్టడి ఆలోచనలో కర్ణాటక సర్కారు



పిల్లలకు సోషల్ మీడియా వినియోగాన్ని నియంత్రించే అంశంపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే తెలిపారు. దీనివల్ల ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు శుక్రవారం శాసనసభలో ఆయన వెల్లడించారు. బీజేపీ సీనియర్ ఎమ్మెల్యే ఎస్. సురేశ్ కుమార్ ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేయగా, మంత్రి స్పందించారు. ఈ విషయం చాలా తీవ్రమైనదని, ఇప్పటికే ఫిన్‌లాండ్, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాలు పిల్లల సోషల్ మీడియా వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయని ప్రియాంక్ ఖర్గే గుర్తుచేశారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఎలా ఉపయోగించాలనే దానిపై మేం చర్చిస్తున్నాం. ఈ అంశం ప్రస్తుతం పరిశీలనలో ఉంది" అని ఆయన తెలిపారు. ఇప్పటికే మెటా సంస్థ సహకారంతో రాష్ట్రంలో 'డిజిటల్ డిటాక్స్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందులో దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు, లక్ష మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని వివరించారు. అంతకుముందు సభలో మాట్లాడిన సురేశ్ కుమార్, 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను ఆస్ట్రేలియా నిషేధించిందని ప్రస్తావించారు. "పిల్లలు యుక్తవయస్కులు కాకముందే అశ్లీల కంటెంట్‌కు బానిసలవుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం. వెంటనే చర్యలు తీసుకోకపోతే మన పాఠశాలలు, కుటుంబ వ్యవస్థలు నాశనమవుతాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ వద్ద అత్యంత భద్రంగా ఉన్నాయి



నిజాం నవాబులకు చెందిన అపురూప ఆభరణాలపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ నగలు ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆధీనంలో అత్యంత భద్రంగా ఉన్నాయని, అయితే వాటిని శాశ్వత ప్రదర్శన కోసం హైదరాబాద్‌కు తరలించే విషయంపై ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిన్న రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 1995 నుంచి 173 అపురూపమైన నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ లాకర్లలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అని అడగగా, మంత్రి 'అవును' అని బదులిచ్చారు. ఈ నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా అని, వాటిని సొంత గడ్డ అయిన హైదరాబాద్‌లో ప్రదర్శించాలన్న ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటుందా అని కూడా ప్రశ్నించారు. దీనికి మంత్రి బదులిస్తూ, నిజాం నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను, వాటితో ముడిపడి ఉన్న ప్రజా ప్రయోజనాలను తమ మంత్రిత్వ శాఖ గుర్తిస్తుందని తెలిపారు. అయితే, ఆర్‌బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం భద్రతా కారణాల రీత్యా ఈ ఆభరణాలు అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని షెకావత్ వివరించారు. ఈ నేపథ్యంలో వాటిని శాశ్వత ప్రదర్శన కోసం హైదరాబాద్‌కు తరలించే అంశంపై ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.

## 'కాంగ్రెస్‌కు విదేశీ దోపిడీదారులంటే ఎంతో ప్రేమ

గజనీ మహమ్మద్‌ను భారతీయ దోపిడీదారుడిగా మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ అభివర్ణించడంపై బీజేపీ మండిపడింది. కాంగ్రెస్, దాని ఎకోసిస్టమ్ (మద్దతుదారులు) విదేశీ ఆక్రమణదారులను ప్రేమిస్తుందని విమర్శించింది. హిందూ వ్యతిరేక నిరంకుశ శక్తులను కీర్తిస్తుందని ఆరోపించింది. విదేశీ ఆక్రమణదారులు, దోపిడీదారుల పట్ల హమీద్ అన్సారీకి ఉన్న అభిమానం అతని సిక్ మైండ్‌సెట్‌ను ప్రతిబింబిస్తుందని విరుచుకుపడింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రతినిధి సుధాన్షు త్రివేది వ్యాఖ్యానించారు. చరిత్ర పుస్తకాలలో విదేశీ ఆక్రమణదారులు, దోపిడీదారులుగా చిత్రీకరించిన గజనీ మహమ్మద్ సహా చాలా మంది వాస్తవానికి భారతీయలేనని మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. "విదేశీ ఆక్రమణదారులుగా మన చరిత్ర పుస్తకాలు చిత్రీకరించే లోడీ, గజనీ ఎవరో అనే విషయం నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను. వారందరూ భారతీయ దోపిడీదారులు. వారు పొరుగు దేశం నుంచి భారత్‌కు రాలేదు. మనం రాజకీయంగా వారు భారత్‌లో దేవాలయాలను, ఇతర కట్టడాలను నాశనం చేశారని చెప్పడం సౌకర్యంగా ఉంటుంది. కానీ వారందరూ భారతీయులే" అని హమీద్ అన్సారీ పేర్కొన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. మాజీ ఉపరాష్ట్రపతిపై బీజేపీ మండిపడింది. సోమనాథ్ ఆలయాన్ని ధ్వంసం చేసిన గజినీ మహమ్మద్‌ను పొగుడుతూ హమీద్ అన్సారీ వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హిందూ ద్వేషులను ప్రశంసిస్తూ, వారి దురాగతాలను కప్పిపుచ్చుతుందని ఆరోపించారు.

# వారు లేనిదే అడుగు పడదు!

-మొదటిపేజీ తరువాయి

18 నుంచి 39 ఏళ్ల వయసున్న వారు 45.50 శాతం మంది ఉన్నారు. వృద్ధులు, మధ్య వయసు ఓటర్ల ఆలోచనలు చాలా వరకు స్థిరంగా ఉంటాయి. అయితే యువత ఆలోచనలు వారికి కాస్త భిన్నంగా ఉంటాయి. యువత సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మొదలుకొని, పార్టీల తరఫున ప్రచారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు. బరిలో నిలిచే అభ్యర్థులుగానూ యువతనే అధికంగా ఉండనుండటంతో ఎన్నికల్లో వీరి పాత్రే కీలకంగా మారనుంది. పట్టణ ప్రాంత ఓటర్లలో ఎక్కువ మంది అక్షరాస్యులైన యువత ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా ఓటరు చైతన్యం, ఓటు నమోదు, పోలింగ్, పార్టీల వైఖరి తదితర అంశాలపై పెద్ద ఎత్తున ప్రచారాలు సాగుతున్నాయి. దీనికి తగ్గట్టుగానే వారి నుంచి స్పందన వస్తోంది.

ఇన్‌స్టాగ్రాం, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగా, గ్రూపుల్లో చురుగ్గా ఉండే యువత పార్టీల ప్రచారంలోనూ ముందుంటున్నారు.

ఈ విషయాలను గ్రహించిన అన్ని పార్టీల నాయకులు ఎన్నికల్లో యువ ఓటర్లను ఆకట్టుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించారు. పుర ఎన్నికల్లో జిల్లాలో యువ మార్కు కనిపించనుండగా గెలిచిన వారు యువతకు స్వయం ఉపాధి మార్గాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. యువతకు ఆట స్థలాలు, వ్యాయామశాలలు, ఉద్యోగ శిక్షణ కేంద్రాలు, స్వయం ఉపాధి కల్పన, గ్రంథాలయాల ఏర్పాటు, వ్యక్తిగత రుణాలు, యువజన సంఘాలకు రాయితీపై రుణాల మంజూరు తదితర ప్రయత్నాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### పెద్ద సంఖ్యలో నామినేషన్లు

అయితే మున్సిపల్ ఎన్నికల నామిన్షన్ల దాఖలుకు నేడే చివరి రోజు కావడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆశావహులు పెద్ద సంఖ్యలో నామిషన్లు వేశారు. అయితే అధికార పార్టీ తరఫున పోటి పడుతున్న వారిలో ప్రజాదరణ కలిగిన అభ్యర్థులను నియోజకవర్గాల వారిగా ఇన్‌ఛార్జీల నేతృత్వంలో ఏర్పాటైన స్క్రీనింగ్ కమిటీ తుది ఎంపిక చేయనుంది. ఇంకో వైపు 20 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విడుదల చేశారు. తుది దశకు అభ్యర్థుల ఎంపిక : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది దశకుచేరుకుంది. నామినేషన్లకు చివరి రోజు కావడంతో లోక్‌సభ నియోజకర్గాల వారీగా స్క్రీనింగ్ కమిటీలు ఏర్పాటు చేసింది. లోక్‌సభ పరిధిలో పార్టీ ఇంఛార్జ్‌లను కన్వీనర్లుగా నియమించారు. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్లుగా ఆదిలాబాద్‌కు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కరీంనగర్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వర రావును పీసీసీ నియమించింది. పెద్దపల్లికి మంత్రి జూపల్లి, మెదక్‌కు మంత్రి గడ్డం వివేక్, జహీరాబాద్‌కు మంత్రి అజారుద్దీన్‌కు బాధ్యతలు అప్పగించింది. దీనిలో పాటు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం ఎన్నికల బరిలో నిలిచి వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తున్నాయి.

# కాంగ్రెస్ సెల్ఫ్ గోల్



**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల వేళ సిట్ అధికారులు బీఆర్ఎస్ కు సానుభూతి తెచ్చేందుకు నడుంకట్టుకున్నట్లు కనిపిస్తుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చివిచారణకు పిలవడం మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపుతుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. కాంగ్రెస్ శ్రేణులు ఇదే భయపడుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు చోటు చేసుకున్న కీలక పరిణామం మున్సిపల్ ఎన్నికల్లో కారు పార్టీకి కలసి వచ్చేటట్లు కనిపిస్తుంది. అరవై ఐదేళ్ల వయసులో పెద్దాయనను విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడం పై కాంగ్రెస్ నేతలే లోలోపల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో చేయాల్సిన పని ఇదా? అంటూ కొందరయితే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. ఎంత లేదన్నా కేసీఆర్ తెలంగాణ సాధించిన వ్యక్తిగా నేటికీ ప్రజల్లో చెరగని ముద్ర ఉంది. ఆయన అవినీతి, ఆరోపణలు గత రెండేళ్ల నుంచి ఏ మాత్రం నిరూపించలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ ఏంటన్న ప్రశ్న ప్రజల నుంచి ఎదురవుతుందంటున్నారు. కాళేశ్వరంలో కోట్ల రూపాయలు అవినీతిజరిగిందని ఆరోపణలు చేసి.. కొన్ని నెలల పాటు కమిషన్ తో కాలం గడిపి, తర్వాత నింపాదిగా సీబీఐకి ఇస్తున్నట్లు చెప్పేయడంతోనే అందులో డొల్లతనం బయటపడిందన్న కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. కాళేశ్వరం అవినీతిని తేల్చలేని వాళ్లు ఇక ఫోన్ ట్యాపింగ్ కేసులో సాధించిందేమటన్న ప్రశ్నను బీజేపీ నేతలు కూడా ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా పెద్దాయనను ఇలా విచారణ పేరిట వేధించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టమే కాని, ఎటువంటి ప్రయోజనాలు ఉండవన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. రేపు ఆయన ఇంట్లో విచారణ చేసినా బీఆర్ఎస్ నేతలు చేసే హడావిడితో కొంత సానుభూతి ఆ పార్టీకి వస్తుందని, మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇది అవసరమా? అన్న ప్రశ్న కూడా కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నేతల నుంచి వినిపిస్తుంది. బీజేపీ నేతలు చెబుతున్నట్లు ఇందులో సిట్ అధికారుల కానీ, ప్రభుత్వం కానీ సాధించిందేమీ ఉండదని, కాలయాపన కోసమే ఇటువంటి నోటీసులు ఇవ్వడం, పార్టీకి నష్టంకొని తెచ్చుకోవడం ఎందుకని ప్రశనిస్తున్నారు. మొత్తం మీద కేసీఆర్ ను రేపు విచారించినా తేలేది ఏముంటుందో తెలియదు కానీ.. మున్సిపల్ ఎన్నికల్లో దెబ్బ తగలడం ఖాయమన్న వ్యాఖ్యలు గాంధీ భవన్ నుంచే వినిపిస్తుండటం విశేషం.

# మున్సిపల్స్.. ఎవరి లెక్కలు వారివి






**కరీంనగర్ :** తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వ పాలనకు రిఫరెండంగానే చూడాలి. ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో మున్సిపాలిటీలు, నగరాల్లో కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతుండటంతో అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. అయితే ఎవరికి వారే గెలుపు పై ధీమాగా ఉన్నారు. పంచాయతీ ఎన్నికల తరహా మాత్రం కాదు. ఎందుకంటే పార్టీ సింబల్ మీద జరిగే ఎన్నికలు కావడంతో ఖచ్చితంగా పరిపాలన పై ప్రజా తీర్పు ఎలా ఉందన్నది స్పష్టంగా తెలుస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో గుర్తులుండవు కాబట్టి..ఎవరు గెలిచినా తమ వారిగా వారు చెప్పుకుంటారు. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ మున్సిపల్ ఎన్నికలపై భారీ ఆశలు పెట్టుకుంది. పట్టణాల్లో పేదలతో పాటు తాము గత రెండేళ్ల నుంచి చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి తమను గట్టెక్కిస్తాయని నమ్ముతుంది. మరొకవైపు మరో మూడేళ్లు అధికారంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఉండటంతో తమ నగరాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కే ఓటేయడమని ప్రజల ఆలోచన ఉంటుందని హస్తం పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో పాటు క్యాడర్ కూడా గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తుందని, అలాగే పట్టణ ఓటర్లు విజ్ఞతతో ఓటేస్తారని, అందుకే కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు పై ధీమాగా ఉంది. తమ నాయకత్వాన్ని కూడా పకడ్బందీగా రంగంలోకి దించింది. ఇక బీఆర్ఎస్ నాయకత్వం కూడా మున్సిపల్ ఎన్నికల్లో తమను ప్రజలు ఆదరిస్తారని భావిస్తుంది. పట్టణ ఓటర్లు చాలా తెలివిగా వ్యవహరిస్తారని, గత రెండేళు ్లగా ప్రభుత్వం వ్యవరిస్తున్న తీరుతో పాటు అవినీతి ఆరోపణలు, కుంభకోణాలు ప్రజల్లో పనిచేస్తాయని అంచనా వేస్తుంది. విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎక్కువగా ఉండే పట్టణ ప్రాంతాల్లో తమకు తిరుగులేని ఆధిపత్యం దొరుకుతుందని భావిస్తుంది. మరొకవైపు పట్టణాల్లో తమకు తొలి నుంచి ఉన్న పట్టు ఖచ్చితంగా విజయావకాశాలను మెరుగు పరుస్తుందని చెబుతున్నారు. అయితే ఎలక్షనీరింగ్ చేయడమే ప్రధానమని, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకు రావడమే అతి పెద్ద టాస్క్ అని కారు పార్టీ నేతలు ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. బీజేపీ కూడా ఈ మున్సిపల్ ఎన్నికలపై గంపెడాశలు పెట్టుకుంది. బీజేపీకి తొలి నుంచి పల్లెల కంటే పట్టణ ఓటర్ల మద్దతు ఎక్కువగా ఉంది. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాల్లో గెలుపునకు కూడా ప్రధాన కారణం పట్టణ ఓటర్లేనని అంటున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ వెయ్యికి పైగా సర్పంచ్ పదవులను కైవసం చేసుకున్నామని, ఇక పట్టణాల్లో కమలం జోరును ఆపడం ఎవరి తరమూ కాదని ఆ పార్టీ నేతలు విశ్వసిస్తున్నారు. కేంద్ర నాయకత్వం కూడా మున్సిపోల్స్ పై దృష్టి పెట్టి రాష్ట్ర నాయకులను అప్రమత్తం చేసింది.

## తొలి సీఎంగా నయా రికార్డు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి కార్యాలయం ట్వీట్ : ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సోషల్ మీడియా ఎక్స్‌లో ఓ పోస్టు చేసింది. హార్వర్డ్ కెన్నడీ స్కూల్లో జరిగిన 21వ శతాబ్దంలో నాయకత్వం అనే ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు 62 మంది పాల్గొన్న వారు కోర్సును విజయవంతంగా పూర్తి చేయడంతో ముగిసిందని పేర్కొంది. ఈ కోర్సులో భాగంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతిరోజూ పలు సెషన్లతో కూడిన విస్తృత విద్యా కార్యకలాపాలు జరగాయని తెలిపింది. ఈ కోర్సులో నిర్మాణాత్మక చర్చలు, బృంద చర్చల ద్వారా లీడర్‌షిప్, పరిపాలన, అధికారం పరిపాలన అంశాలపై చర్చ జరిగిందని పేర్కొంది. కోర్సు పూర్తయిన అనంతరం పాల్గొన్న వారికి హార్వర్డ్ ప్రొఫెసర్లు సర్టిఫికెట్లను ప్రదానం చేశారని తన పోస్టులో పేర్కొంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ సందర్శన సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థులతో రేవంత్ రెడ్డి ముచ్చటించారని తెలిపింది.

**హార్వర్డ్‌లో జరిగిన తరగతులకు హాజరైన సీఎం రేవంత్ : సీఎం రేవంత్** రెడ్డి దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొన్న అనంతరం ఈ నెల 24వ తేదీన అక్కడి నుంచి బయలుదేరి అమెరికా వెళ్లారు. యూఎస్‌లోని మసాచుసెట్స్ రాష్ట్రం కేంబ్రిడ్జ్ నగరంలో ఉన్న హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా తరగతులకు హాజరయ్యారు. పలు ఎసైన్‌మెంట్లు పూర్తి చేసి, హోంవర్క్‌లు సమర్పించి, గ్రూప్ డిస్కషన్‌లు, ప్రాజెక్టుల్లో ఆయన భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో 20 దేశాలకు చెందిన నాయకులు, విధాన నిర్ణేతలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా వివిధ దేశాలు, కాలాలు, చరిత్రలోని కీలక సంఘటనలపై ఆధారపడిన కేస్ స్టడీస్‌ను విశ్లేషిస్తూ వాటికి పరిష్కారాలను రూపొందించి తరగతుల్లో విద్యార్థులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి అధికారిక సర్టిఫికెట్‌ను అందుకున్నారు. 'పదవిలో ఉన్న భారతదేశానికి చెందిన ముఖ్యమంత్రుల్లో హార్వర్డ్ నుంచి నాయకత్వ కోర్సులో సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిలిచారని' ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

**హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సీఎం**

అమెరికాలోని హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (హెచ్‌బీఎస్)లో చదువుతున్న ఇండియన్ విద్యార్థులతో రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఆ విశ్వవిద్యాలయానికి చెందిన కెనడీ స్కూల్‌లో ప్రత్యేక కోర్సులో శిక్షణ పొందేందుకు వెళ్లిన ఆయనను హెచ్‌బీఎస్‌లో చదువుతున్న భారతీయ విద్యార్థుల బృందం ఆహ్వానించింది. తన తరగతులు, ఎసైన్‌మెంట్లు పూర్తయిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులను కలిసి ముచ్చటించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు? ఏయే కోర్సులు చదువుతున్నారు? ఈ విశ్వవిద్యాలయన్నే ఎందుకు ఎంచుకున్నారు? ఇక్కడ కెరీర్ మార్గాలు, ఎదురవుతున్న సవాళ్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు వృత్తిపరమైన సమస్యలతో పాటు తన విజయానికి సోపానాలను రేవంత్ రెడ్డి వారికి వివరించారు. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాన్ని, ముఖ్యాంశాలను విద్యార్థులతో పంచుకున్నారు. తమ పరిచయాలు, ప్రతిభను ఉపయోగించి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్, తెలంగాణలో అవకాశాలను, వనరులను సద్వినియోగం చేసుకోవడానికి బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని రేవంత్ రెడ్డి వారిని కోరారు.

## కేసీఆర్ అభ్యర్థనను తిరస్కరించిన సిట్

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్ణయించింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్టు సమాచారం. విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా కేసీఆర్ వెంటనే స్పందించి ప్రత్యుత్తరం పంపారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సుముఖత వ్యక్తం చేసిన సిట్ ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా కూడా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారుల వద్ద సమర్పించారు. సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో ఉన్న అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్వీకరించారు. రేపు నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈ సందర్భంగా నామినేషన్ రిజెక్ట్ అయిన అభ్యర్థులకు రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించింది. ఫిబ్రవరి 1న రిజెక్ట్ పై అప్పీల్ చేసుకున్న అభ్యర్థుల కేసులను ఫిబ్రవరి 2న అధికారులు పరిశీలించనున్నారు. ఫిబ్రవరి 3వ తేదీ నాటికి ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుంది. అదే రోజున తుది అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటించనున్నారు. దీంతో ఎన్నికల పోరాటంలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా స్పష్టతకు వస్తుంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. అదే రోజున ఓట్ల లెక్కింపు కూడా చేపట్టనున్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో మున్సిపల్ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమే

-మొదటిపేజీ తరువాయి

చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. ఢిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు.

## తెలంగాణలో వ్యవసాయం భేష్...

**హైదరాబాద్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో తెలంగాణ వ్యవసాయ రంగం సాధించిన ప్రగతి ప్రత్యేక గుర్తింపు పొందింది. 2014 నుంచి 2023 మధ్యలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు భూమి విస్తీర్ణం.. ప్రస్తుతం 2.21 కోట్ల ఎకరాలకు చేరుకోవడం గమనార్హం. కేవలం తొమ్మిదేళ్లలోనే దాదాపు కోటి ఎకరాల అదనపు భూమి సాగులోకి రావడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ప్రధాన కారణంగా నిలిచాయి. ముఖ్యంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మరియు మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలు భూగర్భ జలమట్టాన్ని పెంచి, బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చాయి. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా ఆర్థిక సర్వే నివేదికలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి సంబంధించి ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. గత తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో సాగు యోగ్యమైన భూమి విస్తీర్ణం ఊహించని రీతిలో పెరగడం విశేషం. సాగు విస్తీర్ణం పెరగడమే కాకుండా.. రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తున్నట్లు సర్వే స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో అంటే.. 2014 నుంచి 2023 మధ్య వరకు రాష్ట్రంలో సాగు యోగ్యమైన భూమి విస్తీర్ణం కేవలం 1.31 కోట్ల ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం ఏకంగా 2.21 కోట్ల ఎకరాలకు చేరుకుందని సర్వేలో పేర్కొన్నారు. అంటే దాదాపు ఒక కోటి ఎకరాల అదనపు భూమి కొత్తగా సాగులోకి వచ్చింది. ఇది దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేని విధంగా నమోదైన అతిపెద్ద వృద్ధిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సాగు విస్తీర్ణం ఇంతలా పెరగడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బహుళార్థసాధక ప్రాజెక్టులు, జలవనరుల నిర్వహణ ప్రధాన కారణాలుగా ఆర్థిక సర్వే పేర్కొంది. అందులో ఒకటి మిషన్ కాకతీయ.. గ్రామాల్లోని చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలమట్టం భారీగా పెరిగింది.

# సంపాదకీయం

## విబి జి రామ్ జితో భారత్ వికసించేనా?

ప్రభుత్వాలు మారినప్పుడల్లా నాటి పాలకుల విధానాలను, సంక్షేమ పథకాలను, వాటి పేర్లను మార్చడం పాలకుల రాజకీయ ఎత్తుగడలో భాగం, సహజం కూడా. అయితే మార్పు అనేది పాలకుల సర్వతోముఖాభివృద్ధికి కాకుండా ప్రజలకు కనీస జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ఉండాలి. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పాలకులు రూపొందించిన అభివృద్ధి విధానాలను, సంక్షేమ పథకాలను లోప భూయిష్టమైనవిగా పేర్కొంటూ వాటిని ఆపివేయడం సర్వసాధారణమైన ప్రక్రియగా మారింది. గత ప్రభుత్వాలు ప్రారంభించి, పూర్తి కాని అభివృద్ధి పథకాల (నీటిపారుదల ప్రాజెక్టులు, విద్య, వైద్య తదితర రంగాల పనుల)ను యథాతథంగా కొనసాగిస్తే ఆ పేరుప్రతిష్ఠలు గత ప్రభుత్వానికి దక్కుతాయేమోననే అక్కసుతోనే నిలుపుదల చేయడం మూలంగా లక్షలాది కోట్ల ప్రజాధనం వృథా అవుతుంది. 2005 లో అధికారంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం గ్రామాల నుండి పట్టణాలకి వలసలని నివారించడం, పేదరికాన్ని తగ్గించడం, మహిళా సాధికారతను సాధించడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి ప్రధాన లక్ష్యాలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (కరువు పని, 100 రోజుల పని) చట్టం 2005ను ప్రముఖ ఆర్థికవేత్తలు, మేధావులు, పార్లమెంటు సభ్యులు, వివిధ కమిటీలతో అనేక మార్లు సమావేశాలు నిర్వహించి వారి సూచనలను, సలహాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఎంజిఎన్ఎఆర్ఇజిఎ చట్టరూపం దాల్చి రెండు దశాబ్దాలుగా (కొన్ని లోపాలు ఉన్నప్పటికీ) నిర్దేశించుకున్న లక్ష్యాల వైపు అడుగులు ముందుకు వేస్తున్నది. ఈ పథకం చట్ట రూపంలో ఉన్న కారణంగా ఉపాధి కూలీలకు అన్యాయం జరిగితే చట్టపరంగా న్యాయాన్ని పొందే అవకాశం, ఉపాధి (పని)ని హక్కుగా డిమాండ్ చేసే అవకాశం ఉండడం ఉపాధి కూలీలకు ప్రధాన బలాలైతే ప్రభుత్వం ఈ పథకాన్ని నిరాటంకంగా కొనసాగించడానికి చట్టం రూపంలో హామీ పడి ఉంది. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం 2025 లో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (విబి జి రామ్ జి) మిషన్‌ను వికసిత్ భారత్ 2047 లక్ష్యాలలో భాగంగా తీసుకొచ్చామని చెబుతూనే గత ఉపాధి హామీ పథకంలో అనేక లోపాలున్న కారణంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎంజిఎన్ఎఆర్ఇజిఎ 2005 చట్టం తూచా తప్పకుండా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఉపాధి హామీని నిరాటంకంగా కొనసాగించాలి అని చెబుతోంది. కానీ విబి జి రామ్ జి 2025 మిషన్ అనేది ప్రభుత్వ ఇచ్ఛ ఉన్నంత వరకే కొనసాగుతుంది. వీటి మధ్యనున్న ఈ వ్యత్యాసాన్ని గమనించకపోతే రాబోయే రోజుల్లో ఉపాధి హామీ అనేది 'హక్కు'గా ఉండకుండా పోయే ప్రమాదముంది. నూతన పథకంలో '25 రోజుల పని దినాలను అదనంగా పెంచడం' జియో టాగింగ్ ఆధారంగా వేతనాల చెల్లింపులు తప్ప విబి జి రామ్ జి 2025 లక్ష్యాల్లో చెప్పుకోదగ్గ మార్పులేవీ లేవు. నూతన ఉపాధి పథకానికి కేటాయించే బడ్జెట్‌లో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 10% వాటాను భరించాల్సి ఉంటుంది. గత ఉపాధి హామీ పథకానికి కేంద్రం కేటాయించిన బడ్జెట్‌లో కూలీలు, సిబ్బంది వేతనాలకు 100%, సామాగ్రి కొనుగోళ్లకు వాటా 90%, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వాటా 10శాతం వాటాలు మాత్రమే భరించాయి. ప్రస్తుతం దేశంలోని చాలా రాష్ట్రాలు ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగించలేని పరిస్థితి ఉన్నది. దానికి తోడు నూతన ఉపాధి పథకంలో రాష్ట్రాల నెత్తిన మోపిన భారం కారణంగా ఒకవేళ ఆయా రాష్ట్రాలు ఆసక్తి చూపకపోయినా, రాష్ట్రాల్లో తమకు అనుకూలమైన ప్రభుత్వాలు లేకపోయినా సదరు రాష్ట్రాలు వాటా ఇవ్వలేదనే నెపంతో ఆయా రాష్ట్రాలపై వ్యతిరేకతను కూడగట్టి తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చే విధంగా కుట్రలు చేయడం వలన పథకం లక్ష్యాలు నెరవేరకుండా ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే అవకాశం ఉంది. నూతన పథకంలో రెండవ ప్రధానమైన అంశం వర్షాకాలంలో వ్యవసాయ రంగంలో కూలీల కొరత ఏర్పడుతుందనే కారణంతో 60 రోజుల పాటు ఉపాధి పథకాన్ని నిలిపివేయడం. దీని కారణంగా వ్యవసాయ కూలీల డిమాండ్ తగ్గి తక్కువ వేతనానికే పనికి వెళ్లాల్సి వస్తుంది. వ్యవసాయ పనులకు పోలేనటువంటి వారి జీవనోపాధి దెబ్బ తింటుంది. ఎనభై శాతం యాంత్రీకరణ జరిగిన వ్యవసాయ రంగంలో రెండు నెలల పాటు ఉపాధి పనులు నిలిపివేయడం ఉపాధి నిరోధక చర్యే అవుతుంది. నూతన ఉపాధి పథకంలో కేంద్ర నిర్ణయమే శిరోధార్యంగా ఉండే అవకాశం ఉంది. ఒకవేళ అదే జరిగితే నూతన ఉపాధి పథకం ఏ రాష్ట్రంలో జరగాలి, ఎటువంటి పనులు చేయాలనేది కేంద్రం ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. అప్పుడు రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గడమే కాక వికేంద్రీకరణ ఆదర్శం దెబ్బతిని రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయించే ప్రమాదముంది. బాధ్యత, జవాబుదారీతనం పేరుతో రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం వలన ఉపాధి హామీ అసలు లక్ష్యం నెరవేరకుండా క్రమంగా పథకం ఉనికిని కోల్పోయే ప్రమాదముంది. ఏ పథకమైనా విజయవంతం కావాలంటే పాలకుల్లో దృఢ సంకల్పం, నిరంతర పర్యవేక్షణ, అధికారుల్లో చిత్తశుద్ధి ఉండాలి. అప్పుడే ఉపాధి పథక లక్ష్యాలైన స్థానిక సంస్థలు బలపడడం, ఉత్పాదక ఆస్తుల సృష్టి, ఆర్థిక అసమానతల తగ్గుదల, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ కొంత మేరకైనా సఫలీకృతమై సామాజిక, ఆర్థిక అంతరాల గోడల్ని బద్దలు కొట్టగలం. పాలకులు కూడా దేశాన్ని పట్టిపీడిస్తున్న పేదరికం, నిరుద్యోగం, డ్రగ్స్, ఉగ్రవాదం, అవినీతిలను ప్రధాన శత్రువులుగా భావించినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుంది.


# పట్టణ గెలుపే రేపటి రాజకీయ దిశా నిర్దేశం

తెలంగాణలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల నేపథ్యం రాష్ట్ర రాజకీయాలను మరో కీలక మలుపు వద్ద నిలబెడుతోంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలుగా భావించే మున్సిపల్ ఎన్నికలు ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు, అలాగే బీజేపీకి రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మార్పు అనంతరం తొలిసారిగా పట్టణ స్థాయిలో ప్రజాభిప్రాయాన్ని కొలిచే అవకాశం రావడంతో ఈ ఎన్నికలు కేవలం మున్సిపాలిటీ పాలనకే పరిమితం కాకుండా, రాష్ట్ర స్థాయి రాజకీయ బలాబలాలను నిర్ణయించే పరీక్షగా మారాయి. అందువల్లే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు 'మినీ అసెంబ్లీ ఎన్నికలు'గా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణలో మున్సిపల్ పాలనకు ప్రత్యేక చరిత్ర ఉంది. 2014లో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పట్టణీకరణ వేగంగా పెరిగింది. హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రామగుండం వంటి పట్టణ కేంద్రాలు ఆర్థికంగా, జనాభా పరంగా విస్తరించాయి. 2011 జనగణన ప్రకారం తెలంగాణలో పట్టణ జనాభా సుమారు 38 శాతంగా ఉండగా, తాజా అంచనాల ప్రకారం ఇది 42 శాతానికి చేరువవుతోంది. అంటే రాష్ట్ర రాజకీయాల్లో పట్టణ ఓటర్ల పాత్ర రోజు రోజుకీ పెరుగుతోంది. ఈ పట్టణ ఓటర్లే మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ అసంతృప్తి లేదా మద్దతును నేరుగా వ్యక్తం చేసే స్థితిలో ఉన్నారు.

గత దశాబ్దంలో తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికలను పరిశీలిస్తే, అవి రాష్ట్ర రాజకీయాలకు సూచికలుగా ఎలా మారాయో స్పష్టంగా తెలుస్తుంది. 2019?20లో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ (అప్పట్లో టీఆర్ఎస్) మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 141 మున్సిపాలిటీల్లో 88కి పైగా చోట్ల బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగింది. ఆ ఫలితాలు తరువాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ రాజకీయ వేడిని పెంచాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలు బీజేపీ ఎదుగుదలకు వేదికగా మారగా, బీఆర్ఎస్ తన పట్టును నిలుపుకుంది. ఈ పరిణామాలన్నీ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను ఎలా ప్రభావితం చేస్తాయో అప్పుడే నిరూపించాయి. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలకడం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పు. ఈ నేపథ్యంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి పెద్ద పట్టణ పరీక్షగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ప్రజల ముందుకు వెళ్లే ఈ ఎన్నికల్లో ప్రభుత్వ పనితీరు, ఇచ్చిన హామీల అమలు, పాలన శైలి నేరుగా ప్రజా తీర్పుకు లోనవుతుంది. అందుకే కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మున్సిపల్ ఎన్నికలు రెండు విధాలుగా కీలకం. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల్లో పొందిన ప్రజాభిమానాన్ని పట్టణ స్థాయిలోనూ నిలబెట్టు కోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు బీఆర్ఎస్ హయాంలో బలంగా ఉన్న పట్టణ స్థానిక సంస్థలపై తన పట్టు సాధించాల్సిన రాజకీయ అవసరం ఉంది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 142 మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో అధిక భాగం ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రభావంలోనే ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో తన సామర్థ్యాన్ని చూపించాల్సి ఉంటుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పట్టణ ప్రజల్లో ఎంత మేరకు విశ్వాసం పొందాయన్నది కూడా ఈ ఎన్నికల్లో తేలనుంది. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపినప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం, జీవన వ్యయం, ఇంధన ధరలు, అద్దె భారం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలపై ప్రజల స్పందన కాంగ్రెస్‌కు కీలకంగా మారనుంది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఈ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పునరుజ్జీవనానికి అవకాశంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎదుర్కొంటున్న అంతర్గత అసంతృప్తులు, నాయకుల వలసలు, కార్యకర్తల్లో నైరాశ్యం వంటి పరిస్థితుల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు పరీక్షగా నిలుస్తున్నాయి. గతంలో పట్టణ ప్రాంతాల్లో బలమైన పట్టు ఉన్న పార్టీగా పేరున్న బీఆర్ఎస్, ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తే తన రాజకీయ స్థితిని తిరిగి బలపరుచుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, ఉత్తర తెలంగాణ పట్టణాల్లో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గణనీయమైన ఓటు బ్యాంకు ఉందన్న అంచనాలు ఉన్నాయి. బీఆర్ఎస్ వ్యూహం ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల చుట్టూ తిరగనుంది. అధికారంలోకి వచ్చి తక్కువ కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ఆరోపణలు చేస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. మున్సిపాలిటీలకు నిధుల కొరత, పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు తన రాజకీయ ప్రాధాన్యత ఇంకా తగ్గలేదని నిరూపించుకునే వేదికగా మారాయి. మూడవ ప్రధాన పార్టీగా బీజేపీ కూడా తెలంగాణ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గణనీయమైన విజయాలు సాధించిన బీజేపీ, పట్టణ ఓటర్లలో తన పట్టు పెంచుకోవాలనే లక్ష్యంతో ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి, యువత, వ్యాపార వర్గాల్లో తన ప్రభావాన్ని విస్తరించేందుకు మున్సిపల్ ఎన్నికలను ఉపయోగించుకో వాలని భావిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీని ఆసరాగా చేసుకుని కొన్ని పట్టణాల్లో కీలక పాత్ర పోషించాలన్నది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధానంగా చర్చకు వచ్చే అంశాలు పట్టణ జీవనానికి నేరుగా సంబంధించినవే. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త నిర్వహణ, రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ నిర్మాణాలు, పట్టణ ప్రణాళిక లోపాలు వంటి సమస్యలు ఓటర్లను ప్రభావితం చేస్తాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొన్ని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగు పడ్డాయన్న అభిప్రాయం ఉన్నప్పటికీ, అనేక చోట్ల అసమాన అభివృద్ధి జరిగిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలను ఎంత వేగంగా పరిష్కరిస్తుందన్నది ప్రజల తీర్పులో కీలకంగా మారనుంది. గణాంకాల పరంగా చూస్తే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రాధాన్యత మరింత స్పష్టమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి సుమారు 3,500కు పైగా వార్డులు ఉన్నాయి. ఒక్కో వార్డులో సగటున 3,000 నుంచి 5,000 వరకు ఓటర్లు ఉంటారు. అంటే దాదాపు కోటి మంది పట్టణ ఓటర్లు నేరుగా ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ స్థాయి ఓటర్ల అభిప్రాయం రాష్ట్ర రాజకీయాలకు స్పష్టమైన సంకేతాన్ని ఇస్తుంది. అంతేకాదు, ఈ ఎన్నికల ద్వారా వేలాది మంది ప్రజాప్రతినిధులు ఎంపిక అవుతారు. వీరిలో భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఎదిగే నాయకులు ఉండే అవకాశం ఉంది. అందువల్ల అన్ని పార్టీలు ఈ ఎన్నికలను నాయకత్వ తయారీ వేదికగా కూడా చూస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు పెద్ద సవాల్‌గా మారింది. తెలంగాణలో పట్టణ రాజకీయాల్లో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలపై అవగాహన కీలకంగా ఉంటాయి. పార్టీ ఇమేజ్ ఎంత బలంగా ఉన్నా, స్థానిక అభ్యర్థిపై అసంతృప్తి ఉంటే ఫలితాలు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో అనేక చోట్ల పార్టీ కంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రభావమే గెలుపును నిర్ణయించిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా కీలక సూచికగా మారనుంది. సాధారణంగా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 55 నుంచి 60 శాతం మధ్యే ఉంటుంది. అయితే ఇటీవల పట్టణ ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరగడం, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ కావడంతో ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. అధిక ఓటింగ్ ప్రభుత్వంపై అసంతృప్తిని సూచిస్తుందా లేక ప్రజల చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందా అన్నది ఫలితాల అనంతరం విశ్లేషణకు అంశంగా మారనుంది. మీడియా, సోషల్ మీడియా కూడా ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒక మున్సిపాలిటీలో జరిగిన చిన్న సంఘటన కూడా రాష్ట్రవ్యాప్తంగా చర్చకు రావడం, పార్టీల మధ్య ఆరోపణలు?ప్రత్యారోపణలు పెరగడం రాజకీయ వేడిని పెంచుతోంది. పట్టణ ఓటర్లు వార్తలు, విశ్లేషణలను తక్షణమే అందుకుంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్థితిలో ఉన్నారు. ఇది మున్సిపల్ ఎన్నికలను మరింత సున్నితంగా, ప్రతిష్టాత్మకంగా మారుస్తోంది. మొత్తంగా తెలంగాణలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల పాలనకే పరిమితం కావడం లేదు. ఇవి కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి పెద్ద పట్టణ పరీక్షగా, బీఆర్ఎస్‌కు రాజకీయ పునరుజ్జీవన అవకాశంగా, బీజేపీకి విస్తరణ వేదికగా మారాయి. అభివృద్ధి, సంక్షేమం, పాలన సామర్థ్యం, ప్రజల విశ్వాసం అన్నీ ఈ ఎన్నికల్లో పరీక్షకు నిలుస్తున్నాయి. అందువల్ల తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో తాత్కాలిక ప్రభావంతోనే కాకుండా, భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించే కీలక ఘట్టాలుగా నిలవనున్నాయి.

# తెలుగువారి హస్తభూషణం శంకర నారాయణ నిఘంటువు

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య సాధనే ఏకైక లక్ష్యంగా, అఖండ భారతావనిలో అడుగిడిన శ్వేత జాతీయులు, మొదటగా ప్రారంభించింది వ్యాపారమే. అయితే ముందు వ్యాపారం చేయడానికి, అనంతరం అధికారం చెలాయించడానికి. ఇక్కడి భాషలు రావు. స్థానికలకు భాష వారికి అర్థమయ్యేది కాదు, అలాగే వారి భాష ఈ దేశస్తులకు బోధపడేది కాదు. వ్యాపారం, పరిపాలన అవసరాల దృష్ట్యా, ఆంగ్ల అధికారులు మెలమెల్లగా స్థానికుల భాషల పదాలను తమ భాషలోని తర్జుమా చేసుకోవడం ప్రారంభించారు. ఈ క్రమం లోనే తెలుగు పదాలను అర్థం చేసుకుంటూ, తర్జుమా చేసుకున్నారు. తద్వారా నిఘంటువులు తయారు చేశారు. అలా1818లో విలియం బ్రౌన్ తొలి తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు తయారు చేశాడు. జాన్ కార్నిక్ మారిస్ అనే వ్యక్తి ఇంగ్లీషు తెలుగు నిఘంటువు తయారు చేశాడు. 1821లో క్యాంప్ బెల్ ఇలాంటిదే ఇంకో నిఘంటువు తయారు చేశాడు. తరువాత సీ.పీ. బ్రౌన్ దొర ఇంకో నిఘంటువు 1852 లో (ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి సరిగ్గా అయిదేళ్ల ముందు) తయారు చేశాడు. చాలా మంది తెల్ల అధికారులు ద్విభాషలను తెలిసిన వారినే పెట్టుకున్నారు. అయితే అందరికీ రెండు భాషల్లో అంత ప్రావీణ్యం ఉండక పోవడం సహజమే. వారి అనువాదం అంత కచ్చితంగా ఉండేది కాదు. ఈ సమస్యను సాధ్యమైన రీతిలో అధిగమించడానికి ఆచార్య పాలూరి శంకరనారాయణ విశేష కృషి చేశారు. తొలి ఇంగ్లీష్, తెలుగు నిఘంటువును రూపొందించాడు. ఆచార్య పాలూరి శంకరనారాయణ భాషావేత్త, నైఘంటికుడు, సంస్కృతాంధ్ర పండితుడు, రాయల్ ఏషియాటిక్ సొసైటీ సభ్యుడు. శ్రీకాకుళంలో జన్మించి, మున్సిపల్ హైస్కూల్ లో చదివి, అక్కడే కొంతకాలం ఉపాధ్యాయునిగా పని చేశారు. తర్వాత మద్రాసులో ప్రెసిడెన్సీ కళాశాలలో గణిత శాస్త్ర ఆచార్యుని గా,



మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రధాన పరీక్షల అధికారిగా కూడా పని చేశాడు. కొచ్చిన్ యువ రాజులు, యుక్తవయసులో ఉన్న పిఠాపురం రాజా వంటి వారికి విద్యాబోధన చేశాడు. శంకర నారాయణ రచించిన తెలుగు - ఇంగ్లీషు, తమిళం-ఇంగ్లీషు నిఘంటువు చాలా ప్రసిద్ధి చెందినది. శంకర నారాయణగా పేరొందిన ఆయన పూర్తిపేరు పాలూరి శంకరనారాయణ శ్రేష్ఠి. ఆయన తయారు చేసిన తొలి ఇంగ్లీషు తెలుగు నిఘంటువు పేరే శంకర నారాయణ నిఘంటువు. తన జీవిత కాలంలో ఆయన తమిళనాడు రాజధాని మద్రాసు, ఒరిస్సాలోని గంజాం, జయపురం, మన రాష్ట్రంలోని విజయనగరం, పిఠాపురం, నూజివీడు, నెల్లూరు, కేరళలోని కొచ్చి లను సందర్శించాడు. రాచబిడ్డలకు చదువులు చెబుతున్నప్పుడే ఆయన వారి సౌలభ్యం కోసం ఇంగ్లీషు పదాలు, వాటి తెలుగు అర్థాల జాబితాను తయారు చేశాడు. తరువాత దాన్నే వ్యవస్థీకరించి, ఇంగ్లీషు తెలుగు నిఘంటువుని తయారు చేశాడు. అంతే కాదు, ఆయన తమిళ - ఇంగ్లీషు, ఇంగ్లీషు - తమిళ నిఘంటువులను కూడా తయారు చేశాడు. 1900 ప్రాంతంలో తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు కూడా తయారు చేశాడు. ఆయన తయారుచేసిన తెలుగు నిఘంటువు 1897లో ప్రచురితమైంది. ఆయన బతికుండగానే అయిదు ముద్రణలకు నోచుకుంది. ప్రతి ముద్రణకీ కొత్త పదాలను కలిపారు. ఆయన 1924-25 ప్రాంతంలో చని పోయాడు. ఆ తరువాత 1927 లో గిడుగు సీతాపతి, 1951 లో చిలుకూరి నారాయణ రావు, తరువాత వేదం లక్ష్మీనారాయణ కొత్తకొత్త పదాలను జోడించారు. 1953 లో నారాయణ అయ్యర్ దీనిని పరిష్కరించారు. ఇలా 1897 నుంచి 1953 వరకూ పదకొండు సార్లు పునర్ముద్రణ పొందింది ఈ నిఘంటువు. ఇప్పటికీ ఈ నిఘంటువుయే చాలా చోట్ల ప్రామాణికం. తరతరాల విద్యార్థులకు ఇది హస్త భూషణంగా నిలిచింది. 2004 అక్టోబరులో విజయవాడకు చెందిన విక్టరీ పబ్లిషర్స్ దీన్ని మళ్లీ ముద్రించారు. ఆగస్టు 2005 నాటికి మలి ముద్రణ అవసరమైంది. మళ్లీ 2006, 2007లలో పునర్ముద్రించాల్సి వచ్చింది. కోస్తా, తమిళనాడుల్లో ఆంగ్ల భాష నేర్చు కోవడంలో ఆయన పాత్ర అనన్య సామాన్యం. ఆయన పేరుతోనే ఆయన వ్రాసిన నిఘంటువు పేరొందింది. ఇప్పటికీ శంకరనారాయణ నిఘంటువు అంటే ప్రామాణికమే. ఎస్.రామానుజం చెట్టియార్ ప్రోత్సాహంతో రూపొందిన ఈ తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు మొదటి సారిగా 1900 సంవత్సరంలో మద్రాసు నుండి ప్రచురించ బడింది. తరువాతి కాలంలో అంటే 1927 వరకు చివరి సారిగా ముద్రించారు. దీనిని వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రులు 1953లో తిరిగి ముద్రించ తల పెట్టగా, ఎస్.నారాయణ అయ్యం గార్, వేదం లక్ష్మీ నారాయణ శాస్త్రి అశేష కృషి చేశారు. అలా సదరు సమగ్ర ప్రచురణ 31 జనవరి, 1953లో ప్రచురించ బడింది. ఇది "ఆసియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్" వారు 2003 సంవత్సరంలో మద్రాసు, న్యూఢిల్లీ నుండి ప్రచురించ బడింది.

# గాంధీజీ విగ్రహానికి కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**ఉప్పల్,జనవరి30 (సూర్యరేఖ)**మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీకాలని ప్రధాన కూడలిలో గల గాంధీజీ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశ ప్రజలందరినీ ఒకతాటిపై తెచ్చి స్వాతంత్రం అందించిన మహోన్నతమైన వ్యక్తి అని, కుల,మత,వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మాగాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు.గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితను స్మరించుకుని దేశ సమగ్రతను,ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడు గాంధీజీ అని.. భారత పురోగమనానికి సదా ఓదిక్సూచీలా నిలుస్తారని లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఆటంకాలను లెక్క చేయకుండా ఎదుర్కొని... ఒక్కొక్కటి అధిగమిస్తూ విజయ తీరాలకు చేరాలనే స్ఫూర్తిని..గాంధీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సి ఉందన్నారు.గాంధీజీ ఆశయాల వెలుగులో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్ చిత్తనూరి శ్రీనివాస్,సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్,చింత నర్సయ్య, తాడిశెట్టి రమేష్,భాస్కర్ రావు అశోక్ కుమార్, వెంకటేశ్,నీల శివకుమార్ స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే,శేఖర్ గౌడ్,నిసార్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్కసారక్క తల్లులకు ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గం,కన్నెపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామపంచాయితీలో వనదేవతలు సమ్మక్క సారక్క తల్లులకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న జాతర ప్రాముఖ్యతను ఆయన వివరించారు.సమ్మక్కసారక్క తల్లుల దీవెనలతో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు.స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యేకు భక్తులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదారపు సృజన నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణానికి ఆమోదం పట్ల సర్వత్రా హర్షం




సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం..

కాలనీలవాసులతో కలిసి పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అంబర్ పేట అలీ కేఫ్-ఉప్పల్ నల్లచెరువు వరకు లింక్ రోడ్ నిర్మాణ పనులకు ఆమోదంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అంబర్ పేట,పటేల్ నగర్, రామంతాపూర్,ఉప్పల్ భగాయత్ డిమార్ట్,మెట్రో క్యాష్ అండ్ క్యారీ మీదుగా వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ ఈ రహదారిని ఏర్పాటుకు అడుగులు పడటంతో ఈ ప్రాంత వాసుల కల నెరవేరనుంది.ఈ రోడ్ నిర్మాణానికి రూ.160 కోట్ల నిధులు మంజూరుతో ఈ ప్రాంతంలోని కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి,తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం పటేల్ నగర్ రామంతాపూర్, ఉప్పల్ ప్రాంతాలలోని కాలనీవాసులు త్వరలోనే పనులు చేపట్టబోయే లింక్ రోడ్ మార్గంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు భారీ పాదయాత్ర చేపడతారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గం పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి భారీ నిధులను మంజూరు చేయిస్తున్నారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తాఫిక్,డివిజన్ అధ్యక్షులు రఫిక్,వలపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాషా కాలనీల అధ్యక్షులు టీవీకాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డి కేసీఆర్ నగర్ అధ్యక్షుడు కే.స్వామి, గాంధీనగర్ అధ్యక్షుడు మొగిలి లింగం,శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు పెద్దిరాజు సందీప్ కుమార్ శాంతినగర్ కాలనీ అధ్యక్షుడు టి.నర్సింగరావు సత్యనగర్ కాలనీ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి,మేడ్చల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కిషోర్,కురుమ అధ్యక్షులు గోటికే సత్తయ్య,కోదండరామ ఆలయ మెంబెర్ మల్లయ్య అభయ ఆంజనేయ దేవాలయ మెంబెర్ రఘు జనరల్ సెక్రటరీ బాలయ్య కాంగ్రెస్ నాయకులు సంధ్యరాణి రాజిరెడ్డి ఉపేందర్ రెడ్డి,పూస సత్తాన్న భాస్కర్ అలీమ్ సుధాకర్ డేవిడ్ సంతు,బుల్లెట్ అశోక్ మిట్టు సతీష్ గౌడ్,ముత్యాల జంగయ్య ముత్యాల బాబు



శామ్యూల్,సీమ కండ్ల జంగయ్య విజయ్,అరుణ్ సాయి,శ్రీనివాస్ గౌడ్, నరసింహ శాగ శ్రీధర్ కాషామల్లా శంకర్ ఖదీర్ పెంటయ్య,యాదగిరిరెడ్డి ఉదయకుమార్ జంగారెడ్డి రాంచందర్,నాగరాజు జి. స్వామి శ్రీనివాస్ గౌడ్ కృష్ణ నాగమల్లయ్య శంకర్ గౌడ్ కృష్ణ వెంకటేష్ అంజయ్య రాము చింటు సలీం గౌతమ్ కిరణ్ అంబికా గాయత్రి మేంగా శోభ, గీత బెజ్జం శోభా సువర్ణ, వాసవి. హరీష్ రెడ్డి నరసింహ షేబీర్ ముస్తఫా పాషా గుముల అశోక్ భాను భాస్కర్,నాగ చారి,ఒగ్గు సిద్దులు, సురేష్,శ్రీకాంత్ రాజేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను విడుదల చేసిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్




**బెల్లంపల్లి,జనవరి30 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో జనవరి 12వ తేదీన సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పేరుతో నిర్వహించనున్న నాలుగు జిల్లాల స్థాయి ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను శుక్రవారం బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ విడుదల చేశారు. తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి వరంగల్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల క్రీడాకారులకు నిర్వహించే ఈ పోటీలు పట్టణంలోని సింగరేణి కళావేదికలో జరుగుతాయి.ఈ కార్యక్రమంలో స్కై జిమ్ నిర్వాహకులు పి.సదానందం,సభ్యులు పాల్గొన్నారు.ఈ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనదలచిన వారు 9059540130 మొబైల్ ను సంప్రదించాలని జిమ్ నిర్వాహకులు పి.సదానందం తెలిపారు.

## మహాత్మా ఎగాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)**మహాత్మాగాంధీ78వవర్ధంతి సందర్భంగా మల్లాపూర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ...గాంధీజీ ఆశయాలైన సత్యం, అహింస,సేవా భావనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.గాంధీజీ చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయడమే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్,ప్రకాష్, రాజేష్ శ్రీనివాస్ లక్ష్మీపతి,మోహన్ మల్లికార్జున్,అన్వర్,మహేష్,నాగరాజ్,సాయి,శివ, నాని కృష్ణ,తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గ్రామీణ ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యం..

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**నిజాంపేట,జనవరి30(సూర్యరేఖ)** మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ కబడ్డీ పోటీలలో పాల్గొన్న కబడ్డీ టీంసభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ను మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.అనంతరం కబడ్డీ పోటీల్లో చల్మెడ జట్టు ఘనవిజయం సాధించింది.హోరాహోరీగా జరిగిన ఫైనల్‌లో నిజాంపేట జట్టుపై చల్మెడ క్రీడాకారులు పైచేయి సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.గెలుపొందిన టీమ్‌ను స్థానిక నాయకులు,అధికారులు అభినందించారు.మొదటి స్థానంలో నిలిచిన చల్మెడ జట్టు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వహకులు తెలిపారు. నిజాంపేట జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఇంచార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి ఎంఈఓ యాదగిరి,సర్పంచ్ నరేందర్, ఉపసర్పంచ్ బాబు ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్,పిటిలు లింగం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా..

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా యాసా నాగమణి శ్రీకాంత్ నామినేషన్ దాఖలు




**ఖమ్మం,జనవరి30(సూర్యరేఖ)** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశీస్సులతో గురువారం15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాసా నాగమణి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. 15వార్డ్ నాయకులు కార్యకర్తలు మద్దతుదారులతో కలిసి నామినేషన్ ను సమర్పించారు. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని,ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# 13వ వార్డులో ప్రజాసేవకు మరో అడుగు





బండి ఉమాదేవి ప్రభాకర్ యాదవ్

**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న కుటుంబంగా ఉమాదేవి,ప్రభాకర్ యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఉమాదేవి పోటీకి సిద్ధమవుతుండగా,పదవికంటే ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్న నాయకత్వంగా వార్డు ప్రజలు భావిస్తున్నారు.వార్డు అభివృద్ధి,పేదల సంక్షేమం మహిళల సమస్యలు,సామాజిక సమానత్వం వంటి అంశాలపై ఉమాదేవి ఎప్పటికప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.భర్త బండి ప్రభాకర్ యాదవ్,తో కలిసి ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.కుల మత వర్గ భేదాలు లేకుండా ప్రతి కుటుంబాన్ని సమానంగా చూడడం ఈ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపుగా మారింది. పండుగల సమయంలో ప్రతి గడపను తట్టి శుభాకాంక్షలు తెలియజేయడం అవసరమైన వారికి చీరలు,నిత్యావసర వస్తువులు అందించడం ద్వారా ప్రజలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.ఎక్కడ చిన్న సమస్య కనిపించినా వెంటనే స్పందించడం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం అయ్యేవరకు వెనకడుగు వేయకపోవడం వల్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది."మా ఇంటివారిలా ఉంటారు" అనే అభిప్రాయం 13వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్న ఉమాదేవి నాయకత్వానికి వార్డులో విశేషమైన ఆదరణ కనిపిస్తోంది.రానున్న రోజుల్లో 13వ వార్డు అభివృద్ధికి మరింత నిబద్ధతతో పని చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ వర్ధంతి..



**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్1,2ల ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.సత్యం,అహింస మార్గాలతో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీ సేవలు మరువలేనివని తెలిపారు.గాంధీ చూపిన మార్గంలో యువత నడవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంఏ రేష్మా గజెల్లి మోహన్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ గ్రామాలలో పట్టు కోసం ప్రయత్నిస్తున్న జనసేన.



**సదాశివనగర్,జనవరి30(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన పార్టీ త్వరలో జరగబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటినుండే రూరల్ గ్రామాలలో పట్టు సాధించేందుకు వివిధ గ్రామాలకు చెందిన యువకులు పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారు. ఇందులో భాగంగానే పెద్దాయిపల్లెకు చెందిన భారత రాష్ట్ర సమితి చెందిన ముఖ్యనాయకులు కామిశెట్టి ప్రమోద్,గాలి పవన్ కుమార్ యాదవ్,జనసేన పార్టీలో చేరారు.వీరికి జనసేన పార్టీ నాయకుడు నక్క మల్లేష్,పి.శ్రీకాంత్ యాదవ్,లో పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి 30కోట్లు ఆంధ్రప్రదేశ్ నుండి టీటీడీ నుండి తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అందులో భాగంగానే తెలంగాణ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది.త్వరలో జరగబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ స్థానాల్లో కూడా పోటీ చేస్తుందని పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు.

# ఉప్పల్ లో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు





## గాంధీజీకి నివాళులు అర్పించిన మందమల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)** ఉప్పల్ లో గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు.ఉప్పల్ వార్డు ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు.గాంధీజీ బోధనలైన సత్యం అహింస, శాంతి,సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి..స్వదేశీ,మహిళా సాధికారత,గ్రామ స్వరాజ్యం,పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజేందర్,బజార్ జగన్నాథగౌడ్,ఈగ అంజనేయులు, తెల్కల మోహన్ రెడ్డి ఆగంరెడ్డి,లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి భూసం రఘునాథ రెడ్డి,గౌరిగే మహేష్,ఖాజా మౌలాన్ పూజారి హనుమంతు,సుమన్ రెడ్డి,బాబు జావేద్ విజయ్ కుమార్, జంగయ్య అన్వర్ అఫ్జల్,వహీద్,మెహన్ నాయక్,నాగారం వెంకటేష్ రాములు నాగూర్ బాషా, తిరుపతి,బీరప్ప,భాస్కర్ రెడ్డి,బోడిగే మల్లేష్, ప్రశాంత్ రెడ్డి,శివగౌడ్,రంగుల శేఖర్ ముదిరాజ్, సాయి,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క,సారలమ్మల ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి



మేడారం సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదం పొందిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)**మేడారం సమ్మక్క సారలమ్మలను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.మేడారం సమ్మక్క సారలమ్మలను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో పాటు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం గీతా ప్రవీణ్ అమ్మవార్లను మొకుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,చేర్యాల శ్రీనివాస్ మాస శేఖర్,బాలకృష్ణ గౌడ్,చిన్న మహేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'బస్తీబాట'

మల్లాపూర్ లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీబాట



**మల్లాపూర్,జనవరి30((సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలో సమస్యల్లేకుండా తీర్చడమే బస్తీబాట ఉద్దేశమని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని పఠాన్ బస్తీ, జనప్రియ టౌన్‌షిప్, భవానీనగర్ అన్నపూర్ణకాలనీ ప్రాంతాల్లో శుక్రవారం డివిజన్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఇంజినీరింగ్ విభాగం ఏ.ఈ.సూరజ్, స్థానిక ప్రజలతో కలిసి రోడ్ల సమస్యలు,బాక్స్ డ్రెయిన్ పనులపై సమగ్రంగా చర్చించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి,నియోజకవర్గం ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరీకరిస్తామన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని,మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.బస్తీలలోఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని ప్రజలను నెమలి అనిల్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణకాలనీ అధ్యక్షులు కాటర్ల శేఖర్ బాబు,భవానీనగర్ అడ్వైజర్ బాబుభాయ్,జనప్రియ టౌన్‌షిప్ మాజీ అధ్యక్షులు గణేష్,మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,వర్క్ఇన్‌స్పెక్టర్ బిక్షపతి,సీనియర్ నాయకులు మక్తల బాలరాజ్ గౌడ్,వుండం శ్రీనివాస్,కొయలకొండ రాజేష్,మోయిన్ భాయ్,లక్ష్మీపతి సురేష్ గౌడ్,మహేష్,అశోక్,ఇష్రత్ బానో,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ సమాధి బాపూఘాట్ లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రుల బృందం ఘన నివాళులు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి30(సూర్యరేఖ)** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజకీయ దురంధరుడు ఉత్పల హనుమంతరావు,లతో పాటు మంత్రుల బృందం ఉదయం లంగర్ హౌజ్ బాపూ ఘాట్ లో నివాళులు అర్పించారు.బాపుఘాట్ లోని గాంధీజీ సమాధివద్ద పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్,లు బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు,స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు.బాపూ ఆశయాలే భారత దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలంటూ కొనియాడారు. అణగారిన,సామాజికంగా వెనుకబడిన,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్ముడు అవిశ్రాంత కృషి చేశారనివారి జీవితం,సిద్ధాంతాలు ప్రపంచానికి స్ఫూర్తిని పంచుతున్నాయన్నారు.స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన మహానేతల్లో మహాత్మా గాంధీ అగ్రగణ్యులని సత్యం అహింస మార్గాన్ని అనుసరించడం ద్వారా అతను బ్రిటిష్ వారిని భారతదేశం విడిచి వెళ్ళవలసి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు పరమానందం,వినోద్ సింగ్,అప్సర్ యూసుఫ్ జహి,కూరాకుల కృష్ణ,వెంకట కృష్ణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అహింసా మార్గం స్ఫూర్తిదాయకం..

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి..

జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి..కూరాకుల కృష్ణ



**నాంపల్లి,హైదరాబాద్, జనవరి 30(సూర్యరేఖ)** అహింసే అత్యున్నత కర్తవ్యమనని దాన్ని పూర్తి స్థాయిలో సాధన చేయలేకపోయినా దాని గొప్పతనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి,మానవతా దృక్పథంతో హింసామార్గం నుంచి సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండాలని కోరిన మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రుల బృందంతో కలసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ. శాంతి అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు. నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని కూరాకుల కృష్ణ తెలిపారు. అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంగా ముందుకు సాగాలి

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు తరగతులు నిర్వహించాలి..**

**ఉపాధ్యాయుల బోధన శైలి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించిన**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**నిజాంపేట,జనవరి30(సూర్యరేఖ)**విద్యార్థిని విద్యార్థులను వార్షిక పరీక్షల కోసం సమర్ధవంతంగా సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో శుక్రవారం 10వ తరగతి ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం సైన్స్ ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి ఎంపీడీవో రాజిరెడ్డి ఇన్చార్జి ఎంపీఓ నరసింహారెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు కార్యదర్శులు నర్సింలు,హరిఫ్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడునెలల్లోనే అధ్వానంగా మారిన 765 డీజీ రోడ్డు

**నిజాంపేట,జనవరి30(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు 765 డీజీ ధాంబర్ రోడ్డు పరిస్థితి దయనీయంగా మారింది.నిర్మించి మూడు నెలలు గడవకముందే డాంబర్ లేచిపోయి గుంతలు పడటంతో పనులు నాసిరకంగా ఉన్నాయని,ప్రయాణికులు గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించినా ఫలితం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు దుస్థితి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. మండల కేంద్రమైనప్పటికీ మండల కేంద్రంలో డివైడర్ చాలా చిన్నగా ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే రోడ్డు మధ్యలో లైట్లు అమర్చి ఆరు నెలలు గడుస్తున్న లైట్లను కూడా ప్రారంభించకపోవడం వల్ల గ్రామం అంధకారంలోకి మారుతుంది.ఇకనైనా 765డీజి రోడ్డు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులు,కాంట్రాక్టర్లను మండల ప్రజలు కోరుతున్నారు.



**-మండల కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి..**

**పంజా కుమార్,నిజాంపేట గ్రామవాసి..**



నిజాంపేట మండల కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.అలాగే గ్రామంలో గ్రామం చివరి వరకు డివైడర్ నిర్మించకపోవడం వల్ల గ్రామస్తులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పనులు పూర్తిచేసి మూడు నెలలోనే రోడ్డు అద్వానంగా మారింది.765 డీజీ రోడ్డు అధికారులు అధ్వానంగా మారిన రోడ్డును బాగు చేసి మధ్యలో ఏర్పాటు చేసినటువంటి హైమాక్స్ లైటింగ్ ను త్వరగా ప్రారంభించాలి.

# క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

**నిజాంపేట మండల కేంద్రంలో ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు..**

**ఎంపీడీవో రాజిరెడ్డి,తాహసిల్దార్ శ్రీనివాస్,లు**



**నిజాంపేట,జనవరి30(సూర్యరేఖ)** క్రీడలతో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారుల మధ్య స్నేహభావం పెరుగుతుందని ఎంపీడీవో రాజిరెడ్డి,తాహసిల్దార్ శ్రీనివాస్,లు అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో రాజిరెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాస్,లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ సహనం జట్టు భావన పెంపొందుతాయన్నారు.క్రీడలు ఆరోగ్య' పరిరక్షణకు దోహదపడతాయన్నారు.క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓడినవారు అసంతృప్తి చెందకుండా తిరిగి పోటీల్లో పాల్గొనాలని చెప్పారు.ప్రభుత్వం గ్రామాలలోని యువకుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు.ఈ మండల స్థాయి క్రీడలు ఖోఖో,వాలీబాల్,కబడ్డీ, పోటీలలో గెలుపొందిన విజేతులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.యువకులు చెడు దారిన పడకుండా ఆటల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తుందని,ఈ చక్కటి అవకాశాన్ని యువత సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి,ఇన్చార్జ్ ఎంపీవో నరసింహారెడ్డి,మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు కోమ్మట బాబు,సర్పంచ్,లు చలిమేటి నరేందర్ బాబునాయక్,ఉపసర్పంచ్ గేరిగంటి బాబు వార్డు సభ్యులు లక్ష్మణ్,టంకరి ప్రశాంత్ మ్యాదరి నర్సింలు కృష్ణ కార్యదర్శులు నర్సింలు హరిఫ్ హుస్సేన్ కవిత రాము నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన బండి ఉమాదేవి ప్రభాకర్



**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థులుగా టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్,బండి ఉమాదేవి,లు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. నినాదాలతో పూలవర్షాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న గడ్డం వినోద్ నాయకత్వం వర్ధిల్లాలని,అలాగే ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బండి ప్రభాకర్ ఉమాదేవి నాయకత్వం మరింత బలపడాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ,ప్రజలే తమ సర్వస్వం అనే భావనతో నడిచే ఈ కుటుంబానికి ప్రతి గడపగడప అండగా నిలుస్తామని అక్కడి ప్రజలు స్పష్టం చేశారు. ప్రజల మనిషిగా ప్రజల నమ్మకాన్ని పొందిన నాయకులుగా బండి ప్రభాకర్,ఉమాదేవిపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంతో 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని, రానున్న ఎన్నికల్లో విజయం దిశగా అడుగులు వేస్తోందని రాజకీయ వర్గాలు అక్కడి ప్రజలు విశ్లేషిస్తున్నాయి.

## భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడడానికి ఈ 5 చట్టాలను అమలు చెయ్యండి..

**దేవర వంశీ.**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి30 (సూర్యరేఖ)** భారత దేశచరిత్ర ఎంతో ఘనమైనదని,భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి క్రింద ఉదాహరించిన ఈ 5చట్టాలను అమలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ. భగవత్ గీతలో శ్రీకృష్ణుడు 5 గ్రామాలను అడిగినట్లే,మేము కూడా ఈ 5చట్టాలను అమలు చేయమని,కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని అడుగుతున్నామని అన్నారు. మొదటిది యూనిఫాం సివిల్ కోడ్,మత మార్పిడి నిషేధం,ఏకరూప విద్యా విధానం,కుల మతాలకు అతీతంగా జనాభా నియంత్రణ చట్టం,అక్రమ చొరబాటు నిషేధించబడటం,అక్రమ వలస దారులను వారి వారి స్వదేశాలకు పంపించడం ఈ ఐదు చట్టాలను అమలు చెయ్యాలని కోరుతున్నామని దేవర వంశీ తెలిపారు.ఈ చట్టాలను అమలు చేయక పోతే మొత్తం ప్రపంచంలో,అలాగే భారతదేశ సనాతన ధర్మం పూర్తిగా కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది మన భారత దేశం,సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు.మన సనాతన ధర్మం మన భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్క హిందువు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## జనసేన పార్టీ అభ్యర్థుల నామినేషన్ భారీగా తరలివచ్చిన జనసేన నాయకులు..



**కామారెడ్డి,జనవరి30(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు శుక్రవారం నామినేషన్ వేశారు.ఉదయం 10 గంటలకు నిజాంసాగర్ చౌరస్తా నుండి ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. నామినేషన్ వేసిన వారిలో8వ వార్డు నుండి గడ్కోల్ లక్ష్మినర్సాగౌడ్,9వ వార్డు నుండి కోలా శరత్ కుమార్,26వ వార్డు నుండి మానేకర్ సరిత,లు నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పోటీ చేసిన ప్రతి స్థానంలో గెలిచి పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,నక్క మల్లేష్, పి.శ్రీకాంత్ యాదవ్,తో పాటు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# భయభ్రాంతులకు గురి చేస్తున్న ఫైనాన్సర్లు



అడ్డగోలు దౌర్జన్యం..
అక్రమంగా ఇళ్లలోకి చొరబడి సామాన్లు బయటకు లాగుతున్న సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు..





**ఖమ్మం,జనవరి30(సూర్యరేఖ)** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలపై అమానుష ప్రవర్తన ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో కలకలం రేపింది.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో,ఏయుఫైనాన్స్ సంస్థ సిబ్బంది వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది.ఆర్థిక ఇబ్బందుల కారణంగా లోన్ బకాయి చెల్లించలేకపోయిన కుటుంబాలపై ఫైనాన్సర్లు హద్దులు దాటి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం,ఏయు ఫైనాన్స్ సంస్థ,ఎన్ఎస్పి,ఎస్టీ కాలనీలోని పలువురు పేద కుటుంబాలకు లోన్లు మంజూరు చేసి నెలకు ఒకసారి కొన్నిసార్లు15 రోజులకోసారి వడ్డీతో సహా వసూళ్లు చేస్తోంది. అయితే ఇటీవల ఒక మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండటంతో లోన్ బకాయి చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో కొంత గడువు ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఫైనాన్స్ సిబ్బందిని వేడుకున్నప్పటికీ వారు ఏమాత్రం కనికరం చూపలేదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇదే సమయంలో లోన్‌కు షూరిటీగా ఉన్న వ్యక్తి ఇంట్లోకి ఫైనాన్స్ సిబ్బంది అక్రమంగా చొరబడ్డారని సమాచారం.ఆ వ్యక్తి ఇంట్లో లేని సమయంలో టీవీ,గ్యాస్ సిలిండర్,ఫర్నిచర్ తదితర గృహోపకరణాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు సంఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకోవడంతో ఫైనాన్స్ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ కడతామని పలుమార్లు ప్రాధేయపడినప్పటికీ ఫైనాన్స్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతూ బాధితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాఖ్యలు చేశారని బాధితులు వాపోయారు."మీరు చనిపోతే ఇన్సూరెన్స్ వస్తే మాకు సరిపోతుంది" వంటి అమానుష వ్యాఖ్యలు చేసి మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు.ఈ వ్యాఖ్యలు విన్న స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు,బలహీన వర్గాలపై ఫైనాన్సర్ల ఈ తరహా అక్రమ ఆగడాలు సహించరాదని కాలనీ వాసులు పేర్కొన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా,చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇళ్లలోకి చొరబడి సామాన్లు ఎత్తుకెళ్లడం నేరమని వారు స్పష్టం చేశారు. ఫైనాన్స్ సంస్థల వసూళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతుండగా పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థపై కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఫైనాన్సర్ల దౌర్జన్యాలపై ప్రభుత్వం పోలీసులు తక్షణమే స్పందించి పేద ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు చిలుకానగర్ డివిజన్ సీనియర్ నాయకులు అమర్ తన వంతు ప్రయత్నాన్ని ప్రారంభించారు.దోమల నివారణ కోసం సొంతంగా ఫాగింగ్ మిషన్ అందుబాటలోకి తెచ్చారు.ఫాగింగ్ మిషన్ వాహనాన్ని శుక్రవారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...చిలుకానగర్ డివిజన్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,దోమల నివారణకు డివిజన్ లో ప్రతి బస్తీ,కాలనీలలో ఫాగింగ్ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అమర్,ని అభినందించారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్,అమరేశ్వరి,మచ్చల రఘు,మహేందర్ ముదిరాజ్,సత్యం ఎస్.కె.మొయి నుద్దీన్,జంగయ్య, గండికోట గణేష్ కిరణ్ ఫహీమ్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న సంత్ రవిదాస్ 649వ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి30(సూర్యరేఖ)** జియాగూడ సంజయ్ నగర్ లో శ్రీసూర్యవంశీ సంత్ రవిదాస్ మోచీ సమాజ్ సేవాసంఘ్ ఆద్వర్యంలో సంత్ రవిదాస్ 649వ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని సంఘ్ చైర్మన్ మహేష్కర్ కాంతీలాల్ చౌదరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహేష్కర్ కాంతీలాల్ చౌదరి మాట్లాడుతూ. కులతత్వానికి వ్యతిరేకంగా చేసిన కృషి కారణంగా ఆయన ఆధ్యాత్మిక వ్యక్తిగా మరియు సామాజిక సంస్కర్తగా కూడా ప్రసిద్ధి చెందారని అన్నారు.ద్వేషం,హింస రెచ్చగొడుతున్న నేటి సమాజంలో ఆయన బోధనలు దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాలని ల్ చౌదరి అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు మనోహర్ పూర్వే, కార్యదర్శి ఉమేష్ మహేష్కర్,ఉపాధ్యక్షులు వినోద్,సహ కార్యదర్శి ముఖేష్,కోశాధికారి గణేష్ దేవికర్ ముఖేష్ మావురే మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్,జనవరి30 (సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ పార్టీల చేరికలు పరంపర కొనసాగుతూనే ఉంది.టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు ఎలాగైనా కౌన్సిలర్‌గా గెలవాలనే ఆశతో పార్టీలను సైతం లెక్కచేయకుండా కొంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులుగా వరిలోకి దిగుతూ ఉంటే మరికొంతమంది ఇతర పార్టీలోకి చేరి కౌన్సిలర్ అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. దీంతో నాయకుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది.మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 8,9వార్డులకు ఎలక్షన్ ఇంచార్జ్ గా ఉన్న మేడ్చల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి చేరికలు జరిగాయి. రాజబొల్లారం తాండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కీలక నేత,మాజీ ఎంపీటీసీ మాలోత్ అంకిత రవినాయక్ బీజేపీ పార్టీలో చేరి బీజేపీ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. అదేవిధంగా సైదోనిగడ్డ తాండాకు చెందిన మరో నేత మెగావత్ శాంతి జీవన్ బీజేపీ పార్టీలో చేరి ఆమెకు 8వ వార్డు సైదోనిగడ్డ తాండ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్లంపేట మున్సిపాలిటీలో బీజేపీ విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పార్టీ మరింత దూకుడుగా ముందుకెళ్తోందని అన్నారు.స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం,అభివృద్ధే బీజేపీ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి,నందారెడ్డి,దొడ్ల మల్లికార్జున ముదిరాజ్,మేడ్చల్ మండల మాజీ ఉపాధ్యక్షుడు పూడూరు నరసింహారెడ్డి,ఎల్లంపేట మున్సిపల్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు పుష్ప మల్లారెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు హంస రాణి వీర రాఘవ పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో నామినేషన్లు దాఖలు చేయాలి..

ఎన్నికల అధికారి సంపత్ రెడ్డి



**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో తమ నామినేషన్లను సకాలంలో దాఖలు చేయాలని ఎన్నికల అధికారి సంపత్ రెడ్డి స్పష్టం చేశారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలో ప్రత్యక్షంగా హాజరై ఉన్న అభ్యర్థుల పత్రాలనే మాత్రమే స్వీకరిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఆలస్యంగా వచ్చే వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టంగా తెలియజేశారు.అభ్యర్థులు నామినేషన్ దాఖలులో ఎదుర్కొనే సందేహాలు, సాంకేతిక సమస్యల నివృత్తి కోసం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సౌకర్యాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని తమ నామినేషన్లను లోపరహితంగా దాఖలు చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించినా శాంతిభద్రతలకు భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల అధికారి సంపత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన యువనేత గడ్డం సాయికిరణ్



**ఉప్పల్,జనవరి30(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ శ్రీత్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మెడికూర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఐ చెకప్,బీపీ,షుగర్ ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని బిజెపి యువ నేత గడ్డం సాయికిరణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ లక్ష్యమని తెలిపారు.ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సహకరించిన మెడికూర్ టీమ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. సుప్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి..

నిర్మాణాలలో ప్రగతి సాధించక పోతే చర్యలు..
అధికారులు పనితీరు మార్చుకోవాలి.
కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట (ధన్వాడ),జనవరి30 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో జిల్లా వెనుకబడి ఉండటంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయిలో ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా చేయించాలని, అవసరమైతే ఒకటి రెండుసార్లు లబ్ధిదారులను కలిసి పనులు చేయించాలన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లక్ష్య సాధనపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలు,ఎంపివో,లు,ఏఈలు,పంచాయతీ కార్యదర్శులతో మండలాల వారీగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఇండ్ల నిర్మాణాలలో దామరగిద్ద మండలం అత్యంత వెనుక బడి ఉండటంపై ఆ మండల ఎంపీడీవోను సంజాయిషి అడిగారు.పద్ధతి మార్చుకోవాలని,పనితీరు మెరుగు పరచుకోవాలని తేల్చి చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలే కాకుండా ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వంద రోజుల పని కల్పించడంలో కూడా జిల్లా ప్రగతి మిగతా జిల్లాల కంటే చాలా వెనక బడి ఉందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.అధికారులు ఇకపై స్థానికంగానే ఉండాలని కరాఖండిగా తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో టార్గెట్ పూర్తి చేసిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. టార్గెట్ ఎలా రీచ్ అయ్యారో .! మిగతా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు.అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలకు కొత్త సర్పంచులు వచ్చారని, వారితో సమన్వయం చేసుకుని పరిపాలనను ముందుకు సాగించాలని,పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా కార్యదర్శులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలని తెలిపారు.వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని,లక్ష్యసాధనపై దృష్టిపెట్టని వారిపై చర్యలు తీసుకుంటారని ఆమె స్పష్టం చేశారు.ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# చివరి రోజున నామినేషన్ల వెల్లువ..బెల్లంపల్లిలో 259 దాఖలు







**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజున ఉత్కంఠభరితంగా కొనసాగింది. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు.(30.01.2026) వరకు మొత్తం 259 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.వీటిలో కొన్ని నామినేషన్లు ఇంకా పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డులకు సంబంధించిన నామినేషన్ అప్లికేషన్లను మున్సిపల్ కమిషనర్ సంపత్,సబ్ కలెక్టర్ మనోజ్ పర్యవేక్షణలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణలో భాగంగా మొదటి రోజు 10,రెండో రోజు 87,చివరి రోజు 259 నామినేషన్లు దాఖలయ్యాయని అధికారులు తెలిపారు.మూడు రోజుల వ్యవధిలో మొత్తం నామినేషన్లు అందినట్లు వెల్లడించారు.నామినేషన్ ప్రక్రియ మొత్తం ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా,పూర్తిగా పారదర్శకంగా కొనసాగిందని కమిషనర్ పేర్కొన్నారు.అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.నామినేషన్ల పరిశీలన పూర్తయ్యాక అర్హత గల అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## జనసేన పార్టీని గెలిపించండి అండగా ఉంటాం..

నక్క మల్లేష్



**కామారెడ్డి,జనవరి30(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గెలిపిస్తే పార్టీ తరపున అండగా ఉండి పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కామారెడ్డిపై ప్రత్యేక దృష్టి సాధించి అభివృద్ధికి తోడ్పడుతానని జనసేన నాయకుడు నక్క మల్లేష్ తెలిపారు.కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం తరహాలోతరహా లో కామారెడ్డి జిల్లాలోని ముఖ్యమైన దేవాలయా లపై చర్చించి నిధులు తీసుకొస్తానని ఆయన కామారెడ్డి జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య





**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)**ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై పైడినాయుడు తెలిపిన వివరాల ప్రకారం. మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గా హిల్స్ కాలనీకి చెందిన చెందిన ఎర్రోళ్ల వంశీ యాదవ్(37),శ్రావ్య దంపతులు వీరికి ఇద్దరు సంతానం.వీరు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబ సమేతంగా ఉంటున్నాడు.ఎర్రోళ్ల వంశీ యాదవ్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు.వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేను నాయకుడిని కాను సేవకుడిని





### పదో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు పెద్ద బోయిన ఆశీర్వదిస్తే 11 వ వార్డు అభివృద్ధి చేస్తా కిష్టంశెట్టి

**ఖమ్మం,జనవరి30(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 10,11 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని 10 పెద్దబోయన లక్ష్మీ నరసింహారావు,10,11వ వార్డ్ కౌన్సిలర్ కిస్టంశెట్టి లక్ష్మి,ఏడుకొండలు అభ్యర్థించారు.శుక్రవారం పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 10వ వార్డు కౌన్సిలర్ గా పెద్దబోయన లక్ష్మీ నరసింహారావు పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీదనే దృష్టి కేంద్రీకరించి వారి క్షేమాభివృద్ధి కొరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.గత రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లక్షల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు పుల్లయ్యబంజర, లోకారం గ్రామాల్లో చేశాయని ఇంకా ముందున్న కాలములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు.అధికార పార్టీలో ఉన్న తాము ఏనాడు గ్రామాల్లో కేసులు పెట్టు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు.కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పరిస్థితి తమ పాలసీ కాదని మంచి చేయడమే తప్ప చెడు చేయడం అనేది లేదని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్రిస్టంశేట్టి ఏడుకొండలు మాట్లాడుతూ..11 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా తన సతీమణి కృష్ణంశెట్టి లక్ష్మి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది తెలిపారు.ఎన్నో ఏళ్లకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని,గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బతికి ఉందంటే మేము చేసిన కష్టమేనని అన్నారు.ఎన్ని ఇబ్బందులు వచ్చిన పార్టీని వీడకుండా పార్టీనే నమ్ముకుని పనిచేసామని తెలిపారు.తమ కష్టాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్,తమ నాయకులు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాకు కౌన్సిలర్ అభ్యర్థులుగా సీట్లు కేటాయించడం పై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మా నాయకత్వాన్ని బలపరిచి 10 వార్డు కౌన్సిలర్ పెద్దబోయిన లక్ష్మీనరసింహారావును,11 వార్డు కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాడిశెట్టి శ్రీనివాసరావు,బందెల రాధాకృష్ణమూర్తి,శివాలయం చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,బుర్రి కనకయ్య,రంగు లక్ష్మణరావు,జక్కు కృష్ణయ్య,తండు రాములు,రచబంటి శ్రీనివాసరావు బుర్రీ వీరయ్య వెంకట్ కుటుంబరావు శివ పలువురు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..



**ఖమ్మం,జనవరి30(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉత్సాహంగా ఆటలపోటీలు ప్రారంభమయ్యాయి.కల్లూరు మున్సిపాలిటీ 20 వార్డుల పరిధిలో ఉన్నటువంటి క్రీడాకారులు మొత్తం 200మంది హాజరయ్యారు.ఆటల పోటీలు వాలీబాల్, ఖో-ఖో,కబడ్డీ అథ్లెటిక్స్ యోగ కరాటే పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షకీలా భాను,ప్రిన్సిపాల్ జూనియర్ కాలేజ్, కల్లూరు మెజిస్ట్రేట్ పులి సాంబశివుడు,మండల డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంఈఓ పత్తిపాటి నివేదిత,కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామ దర్శకులు క్రీడా శిక్షకులు పాల్గొని క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కల్లూరు మున్సిపల్ కమిషనర్ ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతలను నిర్వహణ కార్యదర్శి పిడి.బోడా భీమా,పసుపులేటి వీర రాఘవయ్య రాధాకృష్ణ తులసి అప్పారావు గోపి శ్రీనివాస్ నాగబాబు క్రీడాలకు న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించి విజయవంతం చేశారు.ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారి సహాయ సహకారాలు అందించారు.

## కంసాన్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ..



**ధన్వాడ,జనవరి30(సూర్యరేఖ)** ధన్వాడ మండలం కంసాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు.కంసాన్ పల్లి యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లతో పాటు వాటర్ బాటిల్లను అందించారు.గతంలో పాఠశాలకు సౌండ్ సిస్టంతో పాటు పలు సామాగ్రిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట(ధన్వాడ),జనవరి30 (సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్,ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కంట్రోల్ రూమ్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులుతో మాట్లాడుతూ...ఎప్పటికప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. కంట్రోల్ రూమ్,కి ఏవీ అయినా ఫిర్యాదుల వచ్చినయ అని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సాయిబాబా, అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ పోరులో చివరి రోజు నామినేషన్ల జోరు..



**ఖమ్మం,జనవరి30(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపల్ పరిధిలోని 20వార్డు కౌన్సిలర్ల నామినేషన్ పర్వంలో మూడవరోజు సాయంత్రం మూడు గంటలకు మొత్తం 83 నామినేషన్లు దాఖలు అయినట్టు రిటైనింగ్ అధికారి తెలియజేశారు.పార్టీల వారీగా,బిఎస్పి పార్టీ 3,బిజెపి పార్టీ 8,కాంగ్రెస్ పార్టీ 41,సిపిఐ పార్టీ1,స్వతంత్ర అభ్యర్థులు7నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎన్నికల రిటైనింగ్ అధికారి తెలిపారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..




**చెన్నూర్,జనవరి30(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా,భీమారం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జన్మదిన వేడుకలలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ...ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరిన్ని ఉన్నత స్థానాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్,ఉపాధ్యక్షులు నంది శివ,కాసిపేట రవి, జనరల్ సెక్రెటరీ నూతి నాగరాజు జాయింట్ సెక్రెటరీ నాంపల్లి చంద్రశేఖర్,కోశాధికారి కాల్వ నరేష్, పాల్గొన్నారు.

## తొమ్మిదవ వార్డు అభ్యర్థి భారీ ఎత్తున ర్యాలీ..

**మహమ్మద్ ఇర్షత్ నామినేషన్**
**రామాయంపేట రాజకీయాల్లో పవర్ షో!**



**రామాయంపేట,జనవరి30(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ ఇర్షత్ నామినేషన్ దాఖలు కార్యక్రమం భారీ జనసంద్రంగా మారింది.ముస్లిం యువకులు,ప్రజలు బ్యాండ్ మేళాల నడుమ,నినాదాల హోరుతో చేపట్టిన ర్యాలీ పట్టణ రాజకీయాలకు కొత్త ఊపిరి పోసింది.వార్డు సరిహద్దుల నుంచి నామినేషన్ కేంద్రం వరకు సాగిన ర్యాలీ శక్తి ప్రదర్శనలా కనిపించింది.నామినేషన్ అనంతరం మహమ్మద్ ఇర్షత్ మాట్లాడుతూ. “తొమ్మిదవ వార్డు అభివృద్ధి, మహిళల భద్రత,యువతకు ఉపాధి నా ప్రథమ లక్ష్యం..ప్రజల ఆశీర్వాదంతో గెలుపు ఖాయం”అని ధీమా వ్యక్తం చేశారు.ఈ నామినేషన్ ర్యాలీతో తొమ్మిదవ వార్డు పోరు ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారగా,ప్రత్యర్థి వర్గాల్లో ఆందోళన మొదలైందన్న చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది.

## ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ హైడ్రా తనిఖీలు..

**జీహెచ్ఎంసీతో పాటు ఇతర విభాగాలతో సంయుక్తంగా చర్యలు..**
**6షాపులను సీజ్ చేసిన అధికారులు**






**హైదరాబాద్,జనవరి30(సూర్యరేఖ)**అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ శుక్రవారం తనిఖీలు కొనసాగాయి. జీహెచ్ఎంసీ, హైడ్రా,ఫైర్,విద్యుత్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు.ఫైర్ నిబంధనలను పట్టించుకోకుండా షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. సెల్లార్లను గోదాములుగా మార్చడాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు.కెమికల్,పెయింట్ డబ్బాలు నిలువ ఉంచడం,ఫర్నీచర్ తయారీ సామగ్రీతో పరిసరాలు నిండి ఉండడాన్ని అధికారులు గమనించారు.భవన అనుమతులు,ఫైర్ ధ్రువీకరణ పత్రాలు(ఫైర్ ఎన్‌వోసీలు)లేకపోవడాన్ని పలు భవనాల్లో గుర్తించారు.అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మానవ ప్రమేయం లేకుండా. ఆటోమేటిక్‌గా పని చేసే వాటర్ స్ప్రింక్లర్లు,స్మోక్ డిటెక్టర్లు లేకపోవడం. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కానరాని పరిస్థితుల నేపథ్యంలో నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 6షాపులను అధికారులు సీజ్ చేశారు. షాపులుంటున్న భవనాలను గోదాములుగా మార్చరాదని చెబుతూ వస్తోంది.గోదాములు వేరే చోట పెట్టుకుని..షాపుల్లో ఫర్నీచర్ ప్రదర్శన,అమ్మకాలు మాత్రమే ఉండేలా చూడాలని హైడ్రా చెబుతూ వస్తోంది.

**-6 ఫర్నీచర్ షాపులను సీజ్ చేసిన అధికారులు..**

గచ్చిబౌలిలోని లుకింగ్ గుడ్ ఫర్నీచర్ షాప్ బిల్డింగ్ ను అధికారులు సీజ్ చేశారు.సెల్లార్లలో అగ్నిప్రమాదానికి ఆస్కారం ఉండే నిలువలు ఉంచినట్టు నిర్ధారించారు.పెయింట్ డబ్బులు, పరుపులు,బ్యాటరీలు,పెద్ద మొత్తంలో నిలువ ఉంచినట్టు గుర్తించారు.అనుమతి లేని భవనం తోడు ఫైర్ అనుమతులు కూడా లేని పరిస్థితి,సెల్లార్ల ర్యాంపులు మూసేసి స్టాక్ తో నింపినట్టు గుర్తించి చర్యలు తీసుకున్నారు.ఇదే పరిస్థితి కొంపల్లి క్రాస్ రోడ్స్ లోని అను ఫర్నిచర్ షో రూంలో కూడా నెలకొంది.కూకట్‌పల్లితో పాటు అత్తాపూర్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేలో ఉన్న రోయల్ ఓక్ ఫర్నీచర్ షాపులు కూడా నిలువలు ప్రమాదకరంగా సెల్లార్లలో నింపేయడంతో అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ నాగోల్‌లోని బాంటియా ఫర్నీచర్ షోరూం, నాచారంలోని అను ఫర్నీచర్ షోరూంను సీజ్ చేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు.ఈ షాపుల పరిసరాలు ఫైర్ సేఫ్టీ లేని ప్రాంతంగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నూతన కమిటీ ఏకగ్రీవం









## చైర్మెన్ గా సోమ శ్రీనివాస్ గుప్త

**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అభివృద్ధికి నూతన కమిటీ తరపున పని చేయడం జరుగుతుందని నూతన చైర్మెన్ సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు.శుక్రవారం కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవోఎస్ కాలనీలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నూతన చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కమిటీ ప్రధాన కార్యదర్శి విరబొమ్మ సురేష్ గుప్తా,కోశాధికారి ఏదిరై సత్యనారాయణ గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,వ్యవస్థాపకులు సిరంగి బుచ్చయ్య గుప్తా,తాజా మాజీ చైర్మెన్ అర్థం లక్ష్మయ్య గుప్తా,ట్రస్ట్ సభ్యులు ఓరుగంటి భద్రయ్య గుప్తా,పానుగంటి శేఖర్ గుప్త,సోమ అశోక్ గుప్తా,కలకొండ రామ లింగయ్య గుప్తా,గుడిపల్లి శేఖర్ గుప్తా,ఎదిరై శ్రీనివాసు గుప్తా,జీ.నర్సింహా గుప్తా,బొమ్ము సంతోష్ గుప్తా,మాదురి హరీష్ గుప్తాలు పాల్గొని ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ఆలయ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామన్నారు.ఈ మేరకు కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తున్నట్లు వివరించారు.

# మహాత్మాగాంధీ స్ఫూర్తి ఆదర్శనీయం

**మహాత్ముడి మార్గం అనుసరణీయం..**
**శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**



**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)**మహాత్మాగాంధీ స్ఫూర్తి ఆదర్శనీయమని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ వివరించారు. మహాత్మగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా బుద్వేల్లోని గాంధీ విగ్రహంకు సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిమాలిక్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ గాంధీ మార్గాన్ని అనుసరించి గాంధీతత్వాన్ని చాటాలన్నారు.శాంతి అనే గొప్ప ఆయుధంతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టారని వివరించారు.ఆయన స్ఫూర్తిని మనసులో నింపుకొని పని చేస్తూ ముందుకు సాగాలన్నారు.యుగాలు గడిచినా జాతిపిత మహాత్మాగాంధీ జీవనం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు లేకుండా పోరాడి విజయం సాధించిన మహానుభావుడు గాంధీ అన్నారు. ఆయన జీవితం మనకు నైతిక విలువలు సహనం,శాంతి ఎంత ముఖ్యమో నేర్పుతుందన్నారు.గాంధీజీ ఆశయాలను ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రమిన్, హనుమంత్ భాస్కర్‌రంజీత్,శ్రీనివాస సేవాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కల్యాణానికి హాజరు కావాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లకు ఆహ్వానం





**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)**దరాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో జరగనున్న ఎల్లమ్మ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,లు అన్నారు.శుక్రవారం ఈ మేరకు డివిజన్ కమిటీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు అక్కెం రఘు యాదవ్, మైసిరెడ్డి మాధవరెడ్డి,లు మాజీ మంత్రి సబితారెడ్డి,కార్తీక్ రెడ్డి,లను మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణ వేడుకలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.అమ్మవారి కల్యాణ వేడుకలకు హాజరు కావడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అవమానం

**కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించిన మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**
**కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యం హద్దుమీరుతుంది..**



**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)**బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యం హద్దులు మీరుతోందని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తన స్వగ్రామం వీణవంకలో జరిగే సమ్మక్క,సారలమ్మ జాతరలో పాల్గొనకుండా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డిని పోలీసులు అకారణంగా నిర్బంధించడం,వారి కుటుంబసభ్యుల పట్ల దురుసుగా ప్రవర్తించడం రాష్ట్రంలో సాగుతున్న అరాచక నిర్బంధ పాలనకు నిదర్శనమన్నారు. కౌశిక్ రెడ్డి మీద పోలీసుల దౌర్జన్యాన్ని ఎస్.వెంకటేష్ ఖండించారు.ప్రజా సమస్యల మీద నిత్యం పోరాడే నాయకులను మీ నిర్బంధాలతో అక్రమ కేసులతో భయపెట్టలేరని ఆయన పేర్కొన్నారు.వీణవంకలో వన దేవతలు శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లుల ఆశీస్సులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు కలగాలని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించేందుకు వెల్లిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కొబ్బరికాయ కూడా కొట్టనివ్వకుండా పోలీసులు అరెస్ట్ చేశారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నుంచి ఎం.ఏ.ఇమ్రాన్ నామినేషన్ దాఖలు..



**నారాయణఖేడ్,జనవరి30(సూర్యరేఖ)**నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నుంచి చివరి రోజు శుక్రవారం ఎం.ఏ.ఇమ్రాన్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల మధ్య ఉండి సేవలు అందిస్తానని,భవిష్యత్తులో వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రజల విశ్వాసంతో జర్గాని సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## తిరిగి రష్యా చమురు కొనుగోలు చేయనున్న రిలయన్స్

ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కాంప్లెక్స్‌ను నిర్వహిస్తున్న రిల యన్స్ ఇండస్ట్రీస్ మళ్లీ రష్యా చమురు కొనుగోళ్లను ప్రారంభిం చనుంది. కంపెనీకి చెందిన జామ్‌నగర్‌లోని కాంప్లెక్స్ తిరిగి ఫిబ్రవరి నుంచి రోజుకు 1,50,000 బ్యారెళ్ల రష్యా చమురును కొనుగోలు చేయనుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ గురువారం తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది. రిలయన్స్ ఎగుమతులు, చెల్లింపులు, గ్లోబల్ వ్యాపారంలో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. దీంతో డిసెంబర్ తర్వాత రిలయన్స్ రష్యా చమురు కొనుగోలు చేయడం నిలిపేసింది. తాజాగా రిలయన్స్ అమెరికా ఆంక్షల కింద లేని రష్యా కంపెనీల నుంచి ముడిచమురు కొనుగోలు చేయనున్నట్టు చెబుతోంది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా వివరాలను వెల్లడించాల్సి ఉంది. రష్యా చమురు ఇతర దేశాల చమురు కంటే చౌకగా ఉండటంతో కంపెనీ ఆంక్షలకు అనుగుణంగా అమెరికా నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న రష్యా కంపెనీల నుంచి కొనుగోళ్లు నిర్వహించనుంది. ఇక, రష్యా నుంచే కాకుండా సౌదీ అరేబియా, ఇరాక్, కెనడా దేశాల నుంచి కూడా చమురు కొంటోంది. అయితే, పెద్ద రష్యా కంపెనీలపై ఆధారపడటాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో వెనిజులా చమురును మళ్ళీ కొనుగోలు చేయాలని కూడా రిలయన్స్ భావిస్తోంది. దీనికోసం అమెరికా ఆమోదం పొందడానికి కూడా ఇది ప్రయత్నిస్తోంది.


## మైక్రోసాఫ్ట్ సంస్థకు రూ.36 లక్షల కోట్ల నష్టం

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్టాక్ మార్కెట్‌లో భారీ నష్టాలను చవిచూసింది. కొన్ని గంటల్లోనే కంపెనీ వాల్యుయేషన్‌లో 12 శాతం నష్టపోగా, దాని విలువ 400 బిలియన్ డాలర్లకు పైగా పడిపోయింది.భారతీయ కరెన్సీలో ఇది రూ.36 లక్షల కోట్లకు సమానం. స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒకే రోజులో ఇది రెండో అతిపెద్ద నష్టంగా నమోదైంది. గత ఏడాది జనవరిలో ఎన్విడియా 593 బిలియన్ డాలర్లను కోల్పోయింది.

# కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు

**అభివృద్ధి,సంక్షేమానికి నోచుకోని రాష్ట్రం..**
**రాజేంద్రనగర్ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు పని చేస్తాం..**
**పార్టీ అత్తాపూర్ డివిజన్ నూతన అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి30(సూర్యరేఖ)**కాంగ్రెస్ పాలనలో ప్రజలు పూర్తిగా మోసానికి గురయ్యార ని అత్తాపూర్ డివిజన్ భారత రాష్ట్ర సమితి నూతన అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని వ్యాఖ్యానించారు.హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు,బీఆర్ఎస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు.ఇలాంటి విమర్శలు పార్టీకి కొత్తేమి కాదని ఇలాంటి విమర్శలతో ప్రజల నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీని దూరం చేయడం అసాధ్యమని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షునిగా మనం శ్రీరామ్ రెడ్డిని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబిత ఇంద్రారెడ్డి,నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి,లు నియమించారు.ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని శ్రీరామ్ రెడ్డికి అందించారు.ఈ సందర్భంగా ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వనం శ్రీరామ్ రెడ్డికి పార్టీ బలోపేతానికి చొరవ చూపాలని పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ. అత్తాపూర్ డివిజన్లో పార్టీ బలంగా ఉందని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులు ఉన్నారని,వారందరినీ కలుపుకొని పోతూ పార్టీ బలోపేతంపై దృష్టి పెడతానని వివరించారు.ఈ మేరకు మాజీమంత్రి సవితారెడ్డి, కార్తీక్ రెడ్డి,ల సహకారం తీసుకుంటానని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి గతి తప్పిందని,తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు సైతం సంక్షేమ పథకాలకు దూరమయ్యారని అన్నారు. ఇలాంటి చర్యల కారణంగా ప్రజల నుంచి కాంగ్రెస్ దూరం అవుతుందని వివరించారు. ప్రజల్లోనూ కాంగ్రెస్ పై వ్యతిరేకత ప్రారంభమైందని రాబోయే ఏ ఎన్నికల్లో అయినా బీఆర్ఎస్



పార్టీ గెలుపొందడం ఖాయమని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు,ల సహకారంతోపాటు సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,ల సౌజన్యంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసేలా పనిచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,జాలిగం చిత్తారి ముఖేష్, లక్ష్మణ్, శ్రీనివాస్ నరేందర్ రెడ్డి మల్లేష్ జైహింద్ రెడ్డి,శంకర్, మహేష్ ముదిరాజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీస్వామి అమ్మవార్ల స్వర్ణరథోత్సవం

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి30(సూర్యరేఖ)**శ్రీశైలం శైవ క్షేత్రంలో ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని,ఈ సందర్భంగా శ్రీశైలంలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నామని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకారదర్శి,భాగ్యనగర్ కార్వాన్ శివదీక్ష గురు స్వాములు ప్రభు పూజారి తెలిపారు. ఈ సందర్భంగా చరవాణితో మాట్లాడుతూ. ఆరుద్రోత్సవంలో భాగంగా శుక్రవారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయని అనంతరం స్వర్ణరథోత్సవం ఊరేగింపు జరిపించబడిందన్నారు.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని అతివృష్టి అనావృష్టి నివారించబడాలని ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఎవరికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశంలో అగ్నిప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి



జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారని తెలిపారు.రథారూఢులైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయని భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ స్వర్ణరథోత్సవం ప్రారంభమైందని తెలిపారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా



రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం సంప్రదాయ నృత్యం,తప్పెట చిందులు,మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయన్నారు.శ్రీ భ్రమరాంబికమల్లికార్జున స్వామిని శివదీక్ష గురు స్వామి బి.వెంకటేష్ శివకుమార్,రమేష్,అంజి రామకృష్ణ నాగరాజ్ శివదీక్ష స్వాములు దర్శించుకోవడం జరిగింది.

# పదవ వార్డు ఉవ్వెత్తున ఉప్పొంగింది.!









**మద్దెల మాధవి నామినేషన్**
**రామాయంపేట రాజకీయాల్లో పవర్ షో.!**

**రామాయంపేట,జనవరి30 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీలోని పదవ వార్డు రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దెల మాధవి రమేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమం భారీ జనసంద్రంగా మారింది.యువకులు,మహిళలు, ప్రజలు బ్యాండ్ మేళాల నడుమ,నినాదాల హోరుతో చేపట్టిన ర్యాలీ పట్టణ రాజకీయాలకు కొత్త ఊపిరి పోసింది.వార్డు సరిహద్దుల నుంచి నామినేషన్ కేంద్రం వరకు సాగిన ర్యాలీ శక్తి ప్రదర్శనలా కనిపించింది. "మా ఇంటి ఆడబిడ్డ మా అభిమానం"అంటూ యువత నినాదాలు చేయగా,మహిళల పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రతి అడుగులోనూ ప్రజాభిమానం వెల్లువెత్తింది.నామినేషన్ అనంతరం మద్దెల మాధవి మాట్లాడుతూ. "పదవ వార్డు అభివృద్ధి, మహిళల భద్రత,యువతకు ఉపాధి నా ప్రథమ లక్ష్యం. ప్రజల ఆశీర్వాదంతో గెలుపు ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ నామినేషన్ ర్యాలీతో పదవ వార్డు పోరు ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారగా,ప్రత్యర్థి వర్గాల్లో ఆందోళన మొదలైందన్న చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది.

## మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను చంపుతూ నాయకులకు సమ్మక్క జాతరలో పాల్గొనడం సిగ్గుచేటు

**సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్**

**హైదరాబాద్** : ఆదివాసీలను మావోయిస్టు ల పేరుతో చంపుతూ ఆదివాసీల జాతర సమ్మక్క జాతరలో పాల్గొనడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నాయకులకు సిగ్గుండాలని మల్లేపల్లి ప్రభాకర్ సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎద్దేవా చేసారు. స్వతంత్ర జాతీయోద్యమంలో ప్రధాన భూమిక ఆదివాసీలదే అని బీర్స ముండా నాయకత్వంలో వేలాది మంది ఆదివాసీ తమ ప్రాణాలను , జెల్, జంగల్, జమీన్, అడివి మాదే దానికి వరుసూలం మేమే నినాదంతో బ్రిటిష్ సైన్యానికి ఎదురొడ్డి పోరాడినా ఆదివాసీలను, నేటి కేంద్రంలో, రాష్ట్ర ప్రభుత్వం లు ,అడివిలో ఉన్న అపారమైన ఖనిజ,నిధి నిక్షేపాలు,రంగు రాళ్ళు,అడివి సహజ సంపదను దేశంలో ఉన్న కార్పొరేట్ కంపెనీలు, విదేశీ సామ్రాజ్య వాద కార్పొరేట్ సంస్థ లు,టాటా,బిర్లా,అదానీ,అంబానీ, ఎస్సార్,,జిందాల్,లాంటి సంస్థలకు అడివి అప్పగించేందుకు మావోయిస్టు ల పేరుతో చంపుతుందని పేర్కొన్నారు. మధ్య భారతంతో పాటు, తెలంగాణ,ఒరిస్సా,ఆంధ్రా, దండకారణ్యం లో నీ ఆదివాసీలను మావోయిస్టు పేర్లతో చంపుతూ ఒక దేశం, మరో దేశం తో యుద్ధం చేసే స్థాయి కంటే ఎక్కువగా ఆదివాసీ బిడ్డలను అత్యున్నత ఆయుధాలతో, హెలికాప్టర్ లతో బాంబులు వేస్తూ చంపి వేస్తున్నారు ,ఆదివాసీ బిడ్డలను అడివి నుండి వెళ్ళి పోవడానికి కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖ మంత్రి అమిత్ షా డెడ్ లైన్ డేట్ లు పెట్టీ అడివి బిడ్డలను చంపుతున్నారు, హిట్లర్ నాజీ హిజని,హిందూ పసిజని ,మనుధర్మ అమలు కోసం ప్రజాస్వామిక వ్యవస్థ పూర్తిగా అణిచి వేస్తూ,రాజ్యాంగంలో రాసుకున్న మౌళిక హక్కులైన కుడు,గూడు,విద్య,వైద్యం,ఉపాధి ,కల్పించలేని ఈ దళారీ, దోపిడి కాషాయ పాలకులకు ప్రజలను, ఆదివాసీల ను చంపే హక్కు ఎవరిచ్చారని మల్లేపల్లి ప్రభాకర్ తీవ్రంగా మండి పడ్డారు ఈ దళారీ దోపిడి పాలక వర్గాలను ఎదిరించాలంటే దేశంలో ప్రగతిశీల,అభ్యుదయ,విప్లవ సంస్థలు,అంబేద్కర్ వాదులు,అందరూ ప్రజలకు ప్రత్యనయం చూపుతూ ప్రజలకు ,ప్రజా హక్కుల కోసం ప్రజాస్వామిక విలువలు రక్షణ కోసం నిలవాలన్నారు.

## నామినేషన్లను సజావుగా సాగే విధంగా చూడాలి

**ఎన్నికల ప్రవర్తన నియమావాళిని పాటించాలి**
**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**రాయికల్ :** ఎన్నికల ప్రవర్తన నియమావాళిని పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అన్నారు.శుక్రవారం రోజున రాయికల్ మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్బంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంట వెంటనే రోజు వారీగా టీ. పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించుటకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**జగిత్యాల :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, జగిత్యాల, కోరుట్ల,మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ) కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా, శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అదనపు ఎస్పీ వెంట డిఎస్పి రాములు, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, అనిల్ కుమార్,ఎస్.ఐలు ఉన్నారు

## ధర్మపురిపై కాంగ్రెస్ జెండా ఎగురాలే..

**మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించండి..**
**ధర్మపురి లో మంత్రి అడ్లూరి ఎన్నికల ప్రచారం..**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు**



**ధర్మపురి :** మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ధర్మపురి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాడ వాడల తిరిగి ఓటర్లను కలిశారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ధర్మపురి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ధర్మపురి పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటిపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. మొత్తం 15వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మపురి పట్టణానికి చెందిన ఒడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో ఒడ్డెర యువజన సంఘం ధర్మపురి మండల అధ్యక్షుడు తాపళ్ల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శంకర్ రాజుతో పాటు యువనాయకులు సంపంగి రవి, ఉప్పుల శివ, దండ్ల రాజేశ్, సంపంగిశేఖర్, సంపంగి సంజీవ్, రాజేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి

**ప్రభుత్వ పరంగా అదుకుంటామని మంత్రి హామీ..**



ధర్మపురిపట్టణంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురి అయిన స్టార్ బిర్యాణి సెంటర్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను మంత్రి తెలుసుకున్నారు. గతంలో బిర్యాణి సెంటర్ యాజమానికి సంబంధించిన టెంట్ సామాగ్రి సైతం అగ్ని ప్రమాదానికి గురి అయిందని, ప్రస్తుతం బిర్యాణి సెంటర్ ఖాళీ పోవడం వెనుక ఏమైన కుట్ర దాగి ఉందో విచారణ చేపట్టాలని ధర్మపురి సీఐని ఆదేశించారు. రెండు ప్రమాదాల్లో సుమారుగా రూ. 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు మంత్రి వద్ద కనీటి పర్యతం అయ్యారు. ట్రాన్స్ కో సీ అండ్ ఎండీకి ఫోన్ లో మాట్లాడిన మంత్రి ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# అఫీషియల్.. ‘వారణాసి’ విడుదల తేదీని ప్రకటించిన రాజమౌళి

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న పాన్-వరల్డ్ మూవీ ‘వారణాసి’ విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని రాజమౌళి ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించాడు. ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 07 2027న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలిపాడు. ఉగాది, గుడి పడ్వా వంటి పండుగలతో పాటు అంబేద్కర్ జయంతి, శ్రీరామనవమి వంటి వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఈ తేదీని లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు ‘రుద్ర’ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. పురాణాల నేపథ్యంతో కూడిన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నాడు. అంతేకాకుండా, భారతీయ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఈ చిత్రాన్ని 1.43:1 xమీూశ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తుండటం విశేషం. రాజమౌళి మార్క్ ప్రమోషన్లు ఇప్పటి నుంచే మొదలవ్వడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను సృష్టిస్తుందోనని సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.




# టాలీవుడ్‌లోకి రవీనా టాండన్ కూతురి ఎంట్రీ.. అజయ్ భూపతి సినిమాలో ‘మంగ’గా రాషా!

ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వంలో వైజయంతి ఫిల్మ్స్ సమర్పణలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘శ్రీనివాస మంగాపురం’. ఈ సినిమాతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా వెండితెరకు పరిచయమవుతుండటం విశేషం. తాజాగా ఈ మూవీ నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాతో బాలీవుడ్ స్టార్ రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయమవుతోంది. ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామాలో ఆమె ‘మంగ’ అనే పవర్‌ఫుల్ మరియు ఎలిగెంట్ పాత్రలో నటిస్తుండగా, దీనికి సంబంధించిన ఆమె ఫస్ట్ లుక్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. “కోటి మంది దేవతలు నా పక్కనుండి వెళ్తున్నా.. నేను మాత్రం నిన్నే చూస్తూ ఉంటా” అంటూ హీరో శ్రీను ఆరాధించే తీరును బట్టి, కథలో ఆమె పాత్ర ఎంతటి ప్రాధాన్యత కలిగి ఉంటుందో అర్థమవుతోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను అశ్విని దత్ సమర్పణలో వైజయంతి ఫిల్మ్స్, స్వప్న సినిమా మరియు చందమామ కథలు బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన జయకృష్ణ ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించగా, ఇప్పుడు రాషా థడానీ ఎథ్నిక్ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.




# అఘాయిత్యాలను చూస్తుంటే.. సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది



దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న అమానవీయ ఘటన యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆరేళ్ల పసిప్రాయం అని కూడా చూడకుండా ముగ్గురు మైనర్ బాలురు ఆ చిన్నారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ ఘటనపై పౌర సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన చోటే చిన్నారులకు నరకం ఎదురవ్వడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.? తాజాగా ఈ ఘటనపై బాలీవుడ్ నటి భూమి ఫెడ్నెకర్ సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన ఆవేదనను వెల్లడిస్తూ.. నేరస్థులకు చట్టాలన్నా, సమాజమన్నా భయం లేకుండా పోతోందని మండిపడ్డారు. పసి ప్రాణాలకు కనీస రక్షణ కల్పించడంలో మనం ఘోరంగా విఫలమవుతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 10 నుంచి 14 ఏళ్లలోపు వయసున్న బాలురు ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం మన విద్యా వ్యవస్థ, పెంపకం ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఫైర్ అయింది. ముఖ్యంగా దేశంలో వీధి కుక్కల సమస్యలపై గంటలు తరబడి చర్చలు జరుపుతున్న జనాలు.. అంతకంటూ క్రూరంగా ప్రవర్తించే మృగాల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించింది. అలాగే మూగజీవాలను శిక్షించడానికి చూపించే ఆసక్తి ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో ఎందుకు కనపించదు? అని అన్నది. ఈశాన్య ఢిల్లీలోని భజన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చిన్నారిని నిర్భందించి, నోట్లో గుడ్డలు కుక్కి హింసించడం అత్యంత దారుణం అని విమర్శించింది. మన చుట్టూ జరుగుతున్న ఇటువంటి అఘాయిత్యాలను చూస్తుంటే సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోందని ఆమె తన పోస్ట్‌లో పేర్కంది. ఢిల్లీలో జరిగిన ఈ ఘాతుకం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. భూమి ఫెడ్నెకర్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో, నెటిజన్లు సైతం దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం చట్టాలు ఉంటే సరిపోదని, నేరస్థుల గుండెల్లో వణుకు పుట్టించేలా శిక్షలు ఉండాలని బాధితురాలి కుటుంబానికి అండగా పోస్టులు పెడుతున్నారు.



# నేను ఇప్పటికీ ఇండస్ట్రీలో దాని కోసమే ప్రయత్నిస్తాను



విలక్షణ నటనతో ‘మక్కల్ సెల్వన్’గా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి కొత్త చిత్రం ‘గాంధీ టాక్స్’తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా డబ్బు, వృత్తిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కిశోర్ బెలెకర్ దర్శకత్వంలో మూకీ చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా నేడు విడుదలైన నేపథ్యంలో, ఆయన తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరికీ డబ్బు చాలా ముఖ్యమని, అది ఆహారం లాంటి ప్రాథమిక అవసరమని ఆయన కుండబద్దలు కొట్టినట్లు తెలిపారు.?డబ్బుతో తనకున్న సంబంధం ఎప్పుడూ మారలేదని, ఇప్పటికీ దాని కోసమే కష్టపడుతున్నానని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. ”మనం కష్టపడి పనిచేసి మంచి ఫలితాన్ని ఇస్తేనే ప్రజలు మనకు తగిన పారితోషికం ఇస్తారు. లేదంటే ఇవ్వరు” అని ఆయన నిజాయితీగా చెప్పారు. కేవలం సంపాదన కోసం మాత్రమే కాకుండా, పని పట్ల అంకితభావం ఉండాలని, అప్పుడే మనకు గుర్తింపుతో పాటు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఆనందాన్ని డబ్బుతో ముడిపెట్టడం సరికాదని ఈ సందర్భంగా విజయ్ సూచించారు. ”పనులే మనకు అసలైన ఆనందాన్ని ఇస్తాయి, మనం పొరపాటుగా ఆ సంతోషాన్ని డబ్బుతో పోలుస్తున్నాం” అంటూ జీవిత సత్యాన్ని వివరించారు. అదితిరావు హైదరి, అరవింద్ సామి ప్రధాన పాత్రల్లో నటించిన ‘గాంధీ టాక్స్’ చిత్రంలో కేవలం హావభావాలతోనే మెప్పించిన విజయ్, తన మాటలతో కూడా ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# పుష్ప 2 తర్వాత బన్నీ నెక్స్ట్ స్టెప్.. జోడీగా ప్రభాస్ హీరోయిన్..!

‘పుష్ప 2’తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా రేంజ్‌లో మరింత స్ట్రాంగ్‌గా ఎస్టాబ్లిష్ చేసిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. హై ఎనర్జీ యాక్షన్, గట్టి ఎమోషన్, కమర్షియల్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అట్లీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ పూర్తిగా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అల్లు అర్జున్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ‘ఖైదీ’, ‘విక్రమ్’, ‘లియో’, ‘కూలీ’ వంటి సినిమాలతో ఇంటెన్స్ నరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్‌తో బన్నీ సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిలో రూపొందనుండగా, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా బలంగా ఉండనుందని సమాచారం. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్‌కు అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ జతకలిస్తే ఓ ఫ్రెష్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ని ఫిమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ప్రభాస్‌తో ‘సాహో’లో నటించడం ద్వారా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, ఇటీవల ‘స్త్రీ 2’ సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు, అవార్డులు కూడా అందుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై నార్త్‌తో పాటు సౌత్‌లోనూ ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అల్లు అర్జున్ లాంటి పాన్-ఇండియా స్టార్‌తో, లోకేష్ కనగరాజ్ లాంటి క్రేజీ దర్శకుడితో సినిమా అంటే శ్రద్ధా కపూర్ కెరీర్‌లో కూడా ఇది ఒక కీలక టర్నింగ్ పాయింట్ అవుతుందని టాక్. పాన్-ఇండియా మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాలో నటీనటుల ఎంపిక చాలా జాగ్రత్తగా జరుగుతోందని తెలుస్తోంది. అందుకే శ్రద్ధా పేరు పరిశీలనలోకి వచ్చిందని సమాచారం.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,